రైల్వే యు టి ఎస్ యాప్ ను సద్వినియోగం చేసుకోండి- డీసీఎం కమలాకర్ బాబు

➤ మిగతా 3వ పేజిలో..

నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రండి

- ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపు
- ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో రేవంత్ రెడ్డి

➤ మిగతా 2వ పేజిలో..

సూర్యాపేట | శనివారం | 10-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 167 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# తెలంగాణ..ఇకపై ఫ్యూచర్ స్టేట్

- అభివృద్ధికి చిరునామా అర్థంలో రేవంత్ వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్9నిజం చెపుతాం న్యూస్ ))**

ఇకపై తెలంగాణను 'ఫ్యూచర్ స్టేట్' అనే ట్యాగ్ లైన్‌తో పిలుద్దామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో ఫ్యూచర్ స్టేట్‌కు తెలంగాణ పర్యాయ పదంగా నిలుస్తుందని చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం.. కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. టెక్ యూనికార్న్ సీఈవోలను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఐటీ యూనికార్న్ ప్రతినిధులను తెలంగాణకు ఆహ్వానించారు. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చదిద్దుకుందామని సీఎం పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త బ్రాండ్ తీసుకొచ్చారు. ఇకపై తెలంగాణను తెలంగాణ..ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కొత్త నినాదాన్ని వీలైనంత త్వరగా ప్రజల్లోకి తీసుకెళ్లాల న్నారు. ఇకపై రాష్ట్రానికి ఇదే ట్యాగ్‌లైన్‌గా నిలవనుం దన్నారు.తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ముందడుగు వేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసురావడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ఆయన...తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచవ్యాప్తం గా అందరూ త్వరగా గుర్తుంచుకునేలా ట్యాగ్‌లైన్ సూచించారు. ఇకపై తెలంగాణను తెలంగాణ..దిఫ్యూచర్ స్టేట్ గా పిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



హైదరాబాద్‌లో నాల్గో నగరంలో నిర్మిస్తున్నామని ఇందులో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో లాంటి ప్రాజెక్ట్‌లతో తెలంగాణ రాష్ట్రం భవిష్యత్ పూర్తిగా మారనుందన్న ఆయన...అందుకే దీన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా నామకరణం చేశామన్నారు. మెట్రోసిటీగా ఎదిగిన హైదరాబాద్‌ను మరింత విస్తరిస్తున్నామని...కొత్తగా మరో మహానగరమే నిర్మిస్తున్నామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి....పెట్టుబడులు పెట్టేందుకు తరలిరావాని కోరారు. అమెరికాలో ఏ నగరానికి ఆనగరం

ప్రత్యేకమేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో వివిధ రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ప్రతి రాష్ట్రానికి దాని గుర్తింపు తెలియజేసేలా ఓ సరికొత్త ట్యాగ్‌లైన్ ఉండడాన్ని సీఎం రేవంత్ గమనించారు. అవుటాఫ్ మెనీ.. వన్ అనేది న్యూయార్క్ నినాదం కాగా... టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారని తెలుసుకున్నారు. అలాగే కాలిఫోర్నియాకు యురేకా అనే ట్యాగ్‌లైన్ ఉండడాన్ని గమనించారు. ఇదంతా ఎందుకు అని అక్కడి వారిని సంప్రదించగా....ఇదే తమ బ్రాండ్ నినాదమని చెప్పారు. ప్రజలకు బాగా గుర్తుండిపోవాలన్నా...నిత్యం తమలో స్ఫూర్తి నింపేలా ఆయా రాష్ట్రాలకు ట్యాగ్‌లైన్లు పెట్టుకుంటారని తెలిసింది. అక్కడి ప్రజలకు ఎక్కువ ఆ రాష్ట్రం పేరు కన్నా...ట్యాగ్‌లైన్లే గుర్తుంటాయని చెప్పారు. దీంతో అప్పటికప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ఓ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ...ది ఫ్యూచర్ స్టేట్ అంటూ నామకరణం చేశారు.ఇకపై రాష్ట్రాన్ని అందరూ ఇలాగే పిలవాలని పిలుపునిచ్చారు. ఫ్యూచర్ స్టేట్‌లో పెట్టుబడులు పెడితే మీ ఫ్యూచర్‌కు ధోకా ఉండదని పారిశ్రామికవేత్తలకు

➤ మిగతా 2వ పేజిలో..

# తవ్వకాల్లో కుండనిండా బంగారు నాణెలు

- పురాతన గ్రీకు రాజ్యానికి చెందినవిగా అంచనా

**న్యూఢిల్లీ,ఆగస్ట్9(నిజం చెపుతాం న్యూస్ ))**

తుర్కియే పశ్చిమ ప్రాంతంలో ఇటీవల పురాతత్వ శాస్త్రవేత్తలు తవ్వకాలు చేపట్టగా.. ఓ కుండ నిండా బంగారు నాణెలు బయటపడ్డాయి. వీటిపై మోకరిల్లిన విలుకాడు చిహ్నం ఉంది. వీటితోపాటు ఎంతో విలువైన పలు వస్తువులను కూడా గుర్తించారు. ఇవన్నీ క్రీస్తు పూర్వం ఐదో శతాబ్దానికి చెందినవిగా భావిస్తున్నారు. ఇవన్నీ పురాతన గ్రీకు రాజ్యానికి చెందినవిగా అంచనా వేస్తున్నారు. వీటిని సర్డిస్ అనే ప్రాంతంలో తయారుచేసినట్లు భావిస్తున్నారు. ఈ నాణెళిలను కిరాయి సైనికులకు చెల్లించేందుకు వినియోగించి ఉండొచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎవరూ తాము మరోసారి తీసుకునే అవసరం లేదని బంగారు నాణెళిలు పాతిపెట్టరని.. ఇవి ఎవరో దురదృష్టవంతుడైన కిరాయి సైనికుడికి చెందినవి కావొచ్చని యూనివర్శిటీ ఆఫ్ మిచిగాన్‌కు చెందిన క్రిస్టఫర్ రాటే పేర్కొన్నారు. ఒక్కో బంగారు నాణెం అతడి ఒక నెల జీతం కావచ్చని గ్రీక్ చరిత్రకారులు అంచనా వేస్తున్నారు. అప్పట్లో వెండి నాణెళిలను రోజువారీ ఖర్చులకు వాడేవారని భావిస్తున్నారు. క్రీస్తు పూర్వం 427లో ఏథెన్స్‌కు చెందిన ఓ జనరల్ పర్షియా తరఫున దాడి చేసిన కిరాయి హంతకుల సమూహాన్ని మట్టుబెట్టారని.. అందులో వ్యక్తికి చెందినవిగా అనుమానిస్తున్నారు.

# పాతబస్తీలో రౌడీషీటర్ రియాజ్ హత్య

# మనీష్ సిసోడియాకు ఊరట

- బెయిల్ మంజూరు చేసిన సుప్రం కోర్టు
- 17 నెలల సుదీర్ఘ కాలంతరవాత విముక్తి

**న్యూఢిల్లీ,ఆగస్ట్9నిజం చెపుతాం న్యూస్ ))**

సిసోడియాకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆయనకు షరతులతో కూడిన బెయిల్‌ను సుప్రీం మంజూరు చేసింది. ఈ మేరకు ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడింది. ఎక్సైజ్ పాలసీ కేసులో 17 నెలల తర్వాత ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తుది తీర్పును వెలువరించింది. ప్రతి సోమవారం దర్యాప్తు

➤ మిగతా 2వ పేజిలో..

# గిరిజనులను ముందుకు నడిపించాలి

- రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆదర్శం కావాలి
- గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక కృషి
- ఆదివాసీ దినోత్సవంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్ట్9నిజం చెపుతాం న్యూస్ ))**

గిరిజనులు ఇంకా వెనుకబడి ఉన్నారని,వారిని ఆదుకుని ముందుకు నడిపించాల్సి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

➤ మిగతా 2వ పేజిలో..



# సుప్రీం లో లాపతా లేడీస్ చిత్ర ప్రదర్శన

**అమిర్ ఖాన్ రాకతో సిజెఐ సరదా వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,ఆగస్ట్9(నిజం చెపుతాం న్యూస్ ))**

దేశ అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం మరో అరుదైన సందర్భానికి వేదికైంది. బాలీవుడ్ చిత్రం 'లాపతా లేడీస్'ను శుక్రవారం సుప్రీంకోర్టులో ప్రదర్శిచడమే అందుకు కారణం. సాయంత్రం 4.15 గంటల నుంచి ఈ సినిమా ప్రదర్శన ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు ఆమిర్ ఖాన్, ఆ చిత్ర దర్శకురాలు కిరణ్ రావ్ ఆ సినిమాను వీక్షించేందుకు సుప్రీంకోర్టుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమిర్ వస్తున్నట్లు ప్రకటించిన సందర్భంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ సరదా వ్యాఖ్యలు చేశారు. కోర్టులో తొక్కిసలాట తరహా పరిస్థితిని నేను కోరుకోను. కానీ ఈరోజు ఇక్కడ ఆమిర్ ఉన్నారు..అంటూ చమత్కరించారు. ఈ సినిమాను సీజేఐ, ఇతర న్యాయమూర్తులు, వారి కుటుంబాలు, ఇతర సిబ్బంది వీక్షించారు. తన చిత్రాలతో సామాజిక అంశాలను లేవనెత్తే ఆమిర్ సొంత బ్యానర్‌పై 'లాపతా లేడీస్ తెరకెక్కిన విషయం తెలిసిందే. 2001లో గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువ వధువులు రైలు ప్రయాణంలో తప్పిపోయిన సంఘటన ఇతివృత్తంగా దీన్ని తెరకెక్కించారు. లింగ సమానత్వాన్ని చాటిచెప్పే ఈ కామెడీ డ్రామా ఫిల్మ్.. ఈ ఏడాది మార్చిలో విడుదలై సినీ ప్రముఖులు, విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైనా ఓటీటీలో సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది. అంతేకాకుండా విడుదలకు ముందుగానే సెప్టెంబరు 8న ఈ సినిమాను ప్రతిష్ఠాత్మక టోరంటో ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (టీఐఎఫ్ఎఫ్) వేడుకలో ప్రదర్శించారు. ఈ వినోదభరితమైన చిత్రంలో నితాన్షీ గోయల్, ప్రతిభా రంతా, స్పర్శ్ శ్రీవాస్తవ, ఛాయా కదమ్, రవికిషన్ కీలక పాత్రలు పోషించారు.

# జయబచ్చన్‌కు మళ్లీ కోపం వచ్చింది

- జయా అమితాబ్ బచ్చన్‌గా పిలవడంపై అభ్యంతరం
- రాజ్యసబ ఛైర్మన్ తీరుకు నిరసనగా వాకౌట్

**న్యూఢిల్లీ,ఆగస్ట్9(నిజం చెపుతాం న్యూస్ ))**

రాజ్యసభ ఎంపీ, సమాజ్‌వాదీ పార్టీ నాయకురాలు జయా బచ్చన్ మరో మారు కోపానికి వచ్చారు. తన పేరును పదేపదే జయా అమితాబ్ బచ్చన్‌గా పిలవడంపై అభ్యంతరం తెలిపారు. మహిళలకు సొంతంగా పేర్లు ఉండవా అంటూ ప్రశ్నించారు. ఆమెకు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ మద్దతుగా నిలిచారు. మరోసారి జయా బచ్చన్ పేరును జయా అమితాబ్ బచ్చన్‌గా రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సంబోధించడంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. దీనిపై దన్‌ఖడ్ ఆగ్రహం వ్యక్తంచేస్తూ..నాకు పాఠాలు చెప్పొద్దు అని తీవ్రంగా స్పందించారు. దాంతో ఛైర్మన్ క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేయడంతో సభలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. ఛైర్మన్ వైఖరిని నిరసిస్తూ విపక్షాలు వాకౌట్ చేశాయి. దీనిపై జయ మీడియాతో మాట్లాడారు. ఛైర్మన్ ఉపయోగించిన స్వరాన్ని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా. మేం పాఠశాల విద్యార్థులం కాదు. మాలో కొందరు సీనియర్ సిటిజెన్లు కూడా ఉన్నారు. ప్రతిపక్ష నేత మాట్లాడేందుకు నిల్చున్న సమయంలో ఆయన మాట తీరు బాధించింది. మైక్ కట్ చేశారు.

➤ మిగతా 2వ పేజిలో..

# బంగ్లాలో హిందువులపై దాడులపై ఆందోళన

ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం

➤ మిగతా 2వ పేజిలో..

# తీహార్ జైలులో అధ్వాన్నంగా పరిస్థితులు

- కవితకు బెయిల్ వస్తుందన్న ఆశతో ఉన్నాం
- కవిత 11 కిలోల బరువు తగ్గిందన్న కెటిఆర్



**హైదరాబాద్,ఆగస్ట్9(నిజం చెపుతాం న్యూస్ ))** 2

ఢిల్లీ మద్యం కేసులో ఆప్ నేత మనీశ్ సిసోడియాకు

# సుంకిశాల ప్రాజెక్టుపై అసత్య ప్రచారం

# బంగ్లాలో హిందువులపై దాడులపై ఆందోళన

**ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం**

**న్యూఢిల్లీ,ఆగస్ట్9(నిజం చెపుతాం న్యూస్ )**

కల్లోలిత బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులు జరుగుతుండంపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో సరిహద్దులో నెలకొన్న పరిస్థితులను సమీక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో భారతీయులు, హిందువులు, ఇతర మైనారిటీల భద్రతను ఈ కమిటీ పర్యవేక్షించనుంది. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఈ కమిటీ నియమించినట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. 'బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని.. భారత్ – బంగ్లాదేశ్ సరిహద్దుపై ప్రస్తుత పరిస్థితిని సమీక్షించడానికి మోదీ ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో ఉన్న భారతీయులు, హిందువులతోపాటు ఇతర మైనారిటీ వర్గాల భద్రతకు సంబంధించి అక్కడి ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేపడుతుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో దక్షిణ బెంగాల్, త్రిపుర విభాగాల బీఎస్ఎఫ్ ఐజీ స్థాయి అధికారులు, ల్యాండ్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో అట్టుడికిన బంగ్లాదేశ్‌లో ముహమ్మద్ యూనుస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన విషయం తెలిసిందే. ప్రధానమంత్రి హోదాకు సమానమైన ముఖ్య సలహాదారుగా వ్యవహరిస్తోన్న యూనుస్.. పౌరుల భద్రతకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. వారిపై దాడుల్ని ఆపడం ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. అయితే, కల్లోలిత దేశంలో హిందువులు సహా మైనారిటీ వర్గాలపై దాడులు జరుగుతుండటం భారత్ సహా పలు దేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

# గిరిజనులను ముందుకు నడిపించాలి

➢ మొదటి పేజీ తరువాయి

అల్లూరి సీతారామరాజు, ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకోవాలి. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలన అంతానికి పోరాడి ప్రాణ త్యాగం చేశారు. స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తూ ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతి కాగలిగారు. అంచెలంచెలుగా ఎదిగిన ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలి. ఆఫ్రికా తర్వాత ప్రపంచంలో రెండో స్థానంలో గిరిజనులు ఉండే దేశం భారత్. అన్ని రంగాల్లో గిరిజనులు ముందుండాలనేదే నా ఆకాంక్ష. మారుమూల ప్రాంతాల్లో ఉండే గిరిజనులు అభివృద్ధి చెందాలి. ప్రధాని వచ్చినప్పుడు అరకు కాఫీ రుచి చూపించాం.తెదేపా ప్రభుత్వ హయాంలో ఏటా ఆదివాసీ దినోత్సవం నిర్వహించాం. గత ఐదేళ్లలో ఈ దినోత్సవాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. ఆదివాసీలంటే శౌర్యం, సహజ ప్రతిభ, నైపుణ్యం కలిగిన వ్యక్తులు. దేశవ్యాప్తంగా 10.42 కోట్ల మంది గిరిజనులున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 27.39 లక్షల మంది ఉన్నారు' అని చంద్రబాబు తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆదివాసీ మహిళలతో కలిసి నృత్యం చేసిన సీఎం.. అనంతరం డప్పు వాయించారు. ఆ తర్వాత అరకు కాఫీ ఉత్పత్తులను పరిశీలించారు. సీఎం చంద్రబాబు, పలువురు ఎమ్మెల్యేలు కాఫీ రుచి చూశారు. అరకు కాఫీ మార్కెటింగ్ తదితర అంశాలపై అధికారులతో సీఎం మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

# తీహార్ జైలులో అధ్వాన్నంగా పరిస్థితులు

**కవితకు బెయిల్ వస్తుందన్న ఆశతో ఉన్నాం**

**కవిత 11 కిలోల బరువు తగ్గిందన్న కెటిఆర్**

**హైదరాబాద్,ఆగస్ట్9 (నిజం చెపుతాం న్యూస్ )**

దిల్లీ మద్యం కేసులో ఆప్ నేత మనీశ్ సిసోడియాకు బెయిల్ వచ్చిందని.. అరవింద్ కేజ్రీవాల్, కవితకు కూడా వస్తుందని భావిస్తున్నామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఛార్జ్‌షీట్ వేశాక జైల్లో ఉంచాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కవితకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశామన్నారు. త్వరలోనే బెయిల్ వస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. జైల్లో కవిత 11 కిలోల బరువు తగ్గారని.. బీపీ, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ తెలిపారు.

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవిత అరెస్టయి తీహార్ జైలులో ఉన్నారు. కవితను బయటకు తీసుకొచ్చేందుకు తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఎలాంటి సానుకూల ఫలితం రాలేదు. తీహార్ జైలులో ఉన్న కవితతో మరోసారి భేటీ అయ్యారు కేటీఆర్. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చేస్తూ కవితకు వచ్చేవారం బెయిల్ వచ్చే అవకాశం ఉందన్నారు. కవిత జైల్లో చాలా ఇబ్బందులు పడుతుందన్న కేటీఆర్.... ఇప్పటికి 11 కిలోల బరువు తగ్గిందన్నారు. లిక్కర్ కేసులో అరెస్టైన అయిన బీపీతో బాధపడుతుందని... రోజుకు రెండు బీపీ టాబ్లెట్లు వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. 11 వేలమంది ఖైదీల సామర్థ్యం ఉన్న జైలులో 30 వేలమంది ఖైదీలున్నారు. జైలు పరిశుభ్రంగా లేదు. జైలుకు వెళ్లి వచ్చిన వాళ్ళు భవిష్యత్‌లో పెద్ద లీడర్లు అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. దేశంలో రాజకీయకోణంలో కొట్లాడేవారికి ఇలాంటివి తప్పవు అంటూ... బెయిల్ కోసం మరోసారి అప్పీలు చేశామన్నారు. ఇదే కేసులో అరెస్టైన సిసోడియా బెయిల్ అంశంపై స్పందిస్తూ.. ఆయనకు బెయిల్ వచ్చింది కాబట్టి మిగతా వాళ్లకు కూడా వస్తుందని భావిస్తన్నామన్నారు.

# సుంకిశాల ప్రాజెక్టుపై అసత్య ప్రచారం

- రిటైనింగ్ వాల్ కూలినా ఎందుకు దాచి పెట్టారు
- సుంకిశాలతో నగర నీటి అవసరాలు తీర్చాం
- నగర నీటికోసం చంద్రబాబు, వైఎస్ కృషి చేశారు
- సుంకిశాల ఘటనకు సిఎం రేవంత్‌దే బాధ్యత
- మంచి జరిగితే వారి ఖాతాలో..లేకపోతే మా ఖాతాలోనా?
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,ఆగస్ట్9(నిజం చెపుతాం న్యూస్ )**

సుంకిశాల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నీటి అవసరాల కోసం సుంకిశాల ప్రాజెక్ట ప్రారంభించా మని చెప్పారు. ప్రాజెక్టుకు పునరుజ్జీవం తెచ్చిందే భారాస ప్రభుత్వమని పేర్కొన్నారు. నాగార్జునసాగర్‌లో డెడ్‌స్టోరేజ్ ఉన్నా హైదరాబాద్‌కు నీటి కొరత రాకూడదనే ఈ ప్రాజెక్ట చేపట్టామన్నారు. హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు సాగు, తాగునీటి కోసం ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. కృష్ణా నదికి నాలుగేళ్లు నీరు రాకపోయినా సుంకిశాల ప్రాజెక్టుతో నీటి ఇబ్బందులు రావు. బెంగళూరు, దిల్లీ, చెన్నైలో నీటి ట్యాంకర్ల కోసం ప్రజలు పోరాడుతున్నారు. హైదరాబాద్‌లో నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి లేదు. నగరంలో 50 ఏళ్ల తాగునీటి అవసరాలకు సరిపడేలా ప్రణాళికలు చేశాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సుంకిశాల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల హైదరాబాద్‌కు తీరని నష్టం. సుంకిశాల ప్రమాదం జరిగినప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ ఘటన గురించి సభలో ఎందుకు ప్రకటన చేయలేదని అన్నారు. కావాలనే దీనిని దాచి పెట్టారని మండిపడ్డారు. విపత్తు జరిగిన విషయం ప్రభుత్వానికి తెలియదా? తెలిసి కూడా నొక్కి పెట్టారా? వద్దని వారించినా ఒత్తిడితో గేట్లు బిగించారని ఇంజినీర్లు చెబుతున్నారు. హడావుడి పనులతోనే సుంకిశాల ప్రమాదం జరిగింది. ఇంజినీర్ల పర్యవేక్షణ, పురపాలక శాఖ అజమాయిషీ లేకుండా పనులు చేపట్టారు. సుంకిశాల ఘటనకు ముఖ్యమంత్రిదే బాధ్యత అని ఆరోపించారు. మంచి అయితే వారి ఖాతా, చెడు అయితే మా ఖాతాలో వేస్తున్నారు. కాంగ్రెస్ నేతలకు పాలన చేతకాదు. సుంకిశాలను భారాస బృందం సందర్శిస్తుంది. విశ్రాంత ఇంజినీర్లను కూడా సుంకిశాలకు తీసుకెళ్తాం. కాంగ్రెస్ నేతల చిల్లర ప్రచారానికి ప్రకృతే సమాధానం చెబుతుందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్ నగర త్రాగునీటి అవసరాల కోసం సుంకిశాల ప్రాజెక్టును నిర్మించారని తెలిపారు. నల్గొండ రైతులు సాగునీటి అవసరాలు తీరకుండా హైదరాబాద్ నగరానికి సుంకిశాల నీళ్లను ఎట్లా తీసుకువెళ్తారని ఆందోళన చేశారన్నారు. రైతులను ఒప్పించి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 90 మిలియన్ గ్యాలన్ల నీళ్లను సుంకిశాల నుంచి నీళ్లను హైదరాబాద్ నగరానికి ఇచ్చారని గుర్తుచేశారు. వైఎస్ హయాంలో 108 మిలియన్ గ్యాలన్ల నీటిని హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల కోసం ఇచ్చారన్నారు. కేసీఆర్ వచ్చాక కాళేశ్వరం, సీతారామ లాంటి ప్రాజెక్టులు కట్టి రైతుల్లో సాగునీటికి ధోకా లేకుండా చేశారని తెలిపారు. కేసీఆర్ సుంకిశాల విషయంలో నాగార్జున సాగర్‌లో డెడ్ స్టోరేజీ ఉన్నా హైదరాబాద్ నగరానికి త్రాగు నీళ్లను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. తాము సుంకిశాలకు వెళ్లి నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చడానికి శంకుస్థాపన చేశామని చెప్పారు. సుంకిశాల నుంచి మూడు పైప్ లైన్ల ద్వారా నీళ్లను ఎత్తిపోసి హైదరాబాద్ నగరానికి నీళ్లను తీసుకువచ్చామన్నారు. ఎల్లంపల్లి నుంచి గోదావరి నీళ్లు, సుంకిశాల నుంచి క్రిష్ణా నీళ్లు, మల్లన్న సాగర్ నుంచి నీళ్లను హైదరాబాద్ నగరానికి తేవడమే లక్ష్యంగా కేసీఆర్ పని చేశారని చెప్పుకొచ్చారు. ఢిల్లీలో నీటి కోసం యుద్దాలను చూస్తున్నామని... కానీ హైదరాబాద్ నగరానికి అలాంటి పరిస్థితి రాలేదన్నారు. చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు కేసీఆర్ హైదరాబాద్ నగరానికి నీళ్లను తేవడంలో కృషి చేశారన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. సీతారామను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టినట్లు భట్టి విక్రమార్క గొప్పలు చెప్పున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం దిగిపోయాక ప్రభుత్వం సుంకిశాలను పట్టించుకోలేదని... అయితే హైదరాబాద్ నగరంలో త్రాగునీటికి ఇబ్బందులు వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వానికి సుంకిశాల గుర్తుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ శాఖ పాలన పడకేసిందన్నారు. సుంకిశాల రిటైనింగ్ గోడ కూలిన రోజు ఆగస్టు 2న అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని.. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం స్టేట్మెంట్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం దృష్టికి ఈ విషయం వచ్చిందా? లేదా? అనేది స్పష్టం చేయాలని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి రాకపోతే అంతకంటే సిగ్గుచేటు లేదని విమర్శించారు. ప్రభుత్వానికి తెలిసినా వారం రోజులు దాచిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హడావిడిగా ప్రభుత్వం గేట్లు అమర్చడం వలన ప్రమాదం జరిగిందన్నారు. కూలీలు షిఫ్ట్ మారే సమయంలో రిటైనింగ్ వా ల్ కూలడంతో ప్రమాదం తప్పిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖను తన వద్ద పెట్టుకుని పాలన గాలికి వదిలేశారని వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు మేడిగడ్డలో ప్రమాదం జరిగితే.. ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. ఆ సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది కాబట్టి అధికారులు, ఏజెన్సీ వెంటనే స్పందించారని తెలిపారు. సుంకిశాల ప్రమాదం జరిగినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఉన్నారన్నారు. ప్రభుత్వం ఏ ఏజెన్సీకి అయితే సుంకిశాల ప్రాజెక్టు అప్పగించిందో ఆ ఏజెన్సీని వెంటనే బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పటి వరకు తెలియకపోతే పరిపాలన మీద పట్టు ఉన్నట్లా...? అని నిలదీశారు. బిఆర్ఎస్ పార్టీపైన చిల్లర దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మంచి జరిగితే వాళ్ళ ఖాతాలో చెడు జరిగితే బీఆర్ఎస్ ఖాతాలో వేసే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని విమర్శలు గుప్పించారు

## తెలంగాణ..ఇకపై ఫ్యూచర్ స్టేట్

➢ మొదటి పేజీ తరువాయి

పిలుపునిచ్చారు. రానున్నది అంతా ఏఐ టెక్నాలజీ కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఆ తరహా పరిశ్రమలను హైదరాబాద్ తీసుకొచ్చేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తోంది. ఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ స్వర్గధామమని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం సైతం పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను అనుసరిస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు హైదరాబాద్ వచ్చి అక్కడి పరిస్థితులను చూసి పెట్టుబడులు పెట్టాలని కోరారు. ప్రభుత్వం తరఫున అన్ని అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి శీధర్‌బాబు హామీ ఇచ్చారు. ప్రపంచ టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూలమైన వాతావరణం ఉందన్నారు.

# జయబచ్చన్‌కు మళ్లీ కోపం వచ్చింది

➢ మొదటి పేజీ తరువాయి

అలా ఎలా ప్రవర్తిస్తారు? మీరు సెలబ్రిటీ అయితే ఏంటి నేను పట్టించుకోనంటూ తీవ్ర పదజాలం వాడుతుంటారు. ఆయన పట్టించుకోవాలని నేను అడగడం లేదు. ఐదోసారి నేను రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నా. నాకు తెలీదా ఏం మాట్లాడాలో..? ఇలాంటి ప్రవర్తన గతంలో ఎన్నడూ చూడలేదు. దీనిపై క్షమాపణలు చెప్పాలి' అని ఆమె డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఆమె వెంట సోనియా గాంధీ కూడా ఉన్నారు.ఇటీవల రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణసింగ్.. జయా అమితాబ్ బచ్చన్ మాట్లాడాలంటూ ఆహ్వానించారు. దీనిపై జయాబచ్చన్ అభ్యంతరం వ్యక్తంచేశారు. 'జయా బచ్చన్ అంటే సరిపోతుంది' అంటూ పేర్కొన్నారు. 'రికార్డుల్లో మీ పూర్తి పేరు ఇలానే ఉంది' అంటూ చెప్పగా.. 'మహిళలకు స్వతహాగా గుర్తింపు లేదా' అంటూ ఆ రోజు ఒకింత అసహనం వ్యక్తం చేశారు.

## మనీష్ సిసోడియాకు భారీ ఊరట

➢ మొదటి పేజీ తరువాయి

సంస్థ ముందు హాజరుకావాలని సిసోడియాను సుప్రీం ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా సుప్రీం విచారించింది. విచారణ పూర్తయిన అనంతరం కొద్ది రోజుల క్రితం తీర్పును రిజర్వ్ చేసి నేడు వెలువరించింది. ఈ క్రమంలోనే 17 నెలల తర్వాత మనీష్ సిసోడియా బయటకు రానున్నారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ మద్యం విధానం కేసులో బెయిల్ లభించింది. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సైతం బెయిల్ మంజూరు కావడంతో ఆప్ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో సిసోడియాకు బెయిల్ సుప్రీం బెయిల్ ఇచ్చింది. ఏ నిందితుడిని కాలపరిమితి లేకుండా జైలులో ఉంచలేరని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేసు విచారణలో పురోగతి లేకపోతే... ఒక పరిమితి దాటిన తర్వాత జైలులో ఉంచలేరని పేర్కొంది. అలా కాదు అని... జైలులో ఉంచాలి అనుకుంటే ఆ వ్యక్తి హక్కులు హరించడమేనని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. బెయిల్‌కి అప్లికేషన్ పెట్టుకోవడం, బెయిల్ పొందడం వారి హక్కు అని ధర్మాసనం పేర్కొంది. సిసోదియాకు బెయిల్ ఇవ్వొద్దు అని దర్యాప్తు సంస్థలు చేసిన వాదనలు అన్నింటినీ ధర్మాసనం తోసిపుచ్చింది. విచారణ ఆలస్యం కావడానికి సిసోడియా కూడా కారణమన్న ట్రయల్ కోర్టు ఆదేశాలను సైతం పక్కనబెట్టింది. ఈ విషయంలో ఢిల్లీ హైకోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలను కూడా సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. బెయిల్ అనేది నియమమని.. జైలు మినహాయింపు అని ట్రయల్ కోర్టులు, హైకోర్టులు గ్రహించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ట్రయల్ వేగంగా జరిగేందుకు సిసోడియా సహరించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సిసోడియా బెయిల్‌ను ఈడీ, సీబీఐ వ్యతిరేకించాయి. సిసోడియా విచారణకు సహకరించడం లేదని, జాప్యం చేస్తున్నారని, అనవసరపు పత్రాలను తనిఖీ చేయాలని కోరుతున్నారని సుప్రీంకోర్టుకు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తెలిపారు. సిసోడియాకు బెయిల్ ఇస్తే సాక్ష్యాలను, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని బెయిల్ ఇవ్వొద్దని సుప్రీంకోర్టును దర్యాప్తు సంస్థలు కోరాయి. గతేడాది అక్టోబర్ నుంచి తనపై ఉన్న కేసుల్లో ఎలాంటి పురోగతి లేదని కాబట్టి తనకు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును సిసోడియా కోరారు. మొత్తానికి ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది.

# పాతబస్తీలో రౌడీషీటర్ రియాజ్ దారుణ హత్య

**హైదరాబాద్,ఆగస్ట్9( నిజం చెపుతాం న్యూస్ )**

బాలాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో కంచన్ బాగ్‌కు చెందిన రియాజ్ అనే రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని దుండగులు బాలాపూర్ ఆర్‌సీఐ రోడ్డులో రియాజ్ ద్విచక్రవాహనాన్ని కారుతో ఢీకొట్టారు. అనంతరం కాల్పులు జరిపి హతమార్చారు. ఘటనా స్థలాన్ని రాచకొండ సీపీ సుధీర్‌బాబు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలిలో పోలీసులు బుల్లెట్‌ను స్వాధీనం చేసుకున్నారు. రియాజ్‌పై బాలాపూర్‌తో పాటు హైదరాబాద్ నగరంలో పలు కేసులున్నాయని సీపీ తెలిపారు. ప్రస్తుతం అతడు మీర్‌పేట్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నట్లు చెప్పారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, దర్యాప్తు కొనసాగుతోందని సీపీ పేర్కొన్నారు.


## రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రండి

- ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపు
- ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఆగస్ట్9( నిజం చెపుతాం న్యూస్ ))**

రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఐటీ సంస్థల అసోసియేషన్ ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో ప్రవాసులు భాగస్వామ్యం పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఎన్నో ఏళ్లుగా కష్టపడి చారిత్రాత్మకమైన హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనందరం కలిసి ప్రపంచ స్థాయి నాల్గవ నగరంగా ఫ్యూచర్ సిటీని తయారు చేసుకుంటున్నాం. హైదరాబాద్లో ఇప్పుడు మీరు పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి తప్పకుండా మీ భవిష్యత్తుకు పెట్టుబడిగా ఉపయోగపడుతుంది..' అని స్పష్టం చేశారు. ఊబోయే దశాబ్దంలో హైదరాబాద్‌ను పునర్నిర్మించే భారీ వ్యూహంతో తమ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ , మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులను చేపట్టిందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సభలో మాట్లాడారు. హైదరాబాద్ ను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు్క టెక్నాలజీ సెంటర్ గా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచ స్థాయి ప్రమాణాలున్న భవిష్యత్తు నగరంగా మారుతుందని అన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు9(నిజం చెబుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన చిలువేరు సంజీవ,నరసమ్మ దంపతులకు కుమార్తె వివాహానికి నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,5,000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయంగా వివాహానికి ఆర్థిక సహాయం చేశారు.ఈ ఆర్థిక సాయం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ్మా,చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో దూసరి వెంకటేష్ గౌడ్,ఉప్పల నాగరాజు,విడం సాయి కిషోర్,చిలువేరు అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 9(నిజం చెపుతాం). మిర్యాలగూడ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ చౌక్ నందు నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు డిసిసి అధ్యక్షుడు లికేతావత్ శంకర్ నాయక్ లి పాల్గొన్నారు .. యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## శ్రీవెంకటరమణ రైస్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో వనమహోత్సవం.



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 9 (నిజం చెపుతాం). మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ వారి ఆధ్వర్యంలో 25 వేల మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా వెంకట రమణ రైస్ మిల్స్ ఆధ్వర్యంలో 250 మొక్కలు నాటి" కార్యక్రమం ప్రారంభించడం జరిగింది... ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు ప్రతి రైస్ మిల్ ఆధ్వర్యంలో 250 మొక్కలను నాటుతామని ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.. నేను నా మిర్యాలగూడ పర్యావరణ పరిరక్షణలో వారు కూడా భాగస్వామ్యులు అవుతున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా వ్యాపార వాణిజ్య సంఘాల వారు, విద్యావంతులు మేధావులు ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అవుతూ మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ప్రకృతి వనంగా తీర్చి దిద్దాలి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## రైల్వే యు టి ఎస్ యాప్ ను సద్వినియోగం చేసుకోండి-డీసీఎం కమలాకర్ బాబు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 9(నిజం చెపుతాం).

రైల్వే శాఖ సాధారణ టిక్కెట్ల కోసం రూపొందించిన యు టి ఎస్ యాప్ ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కే. కమలాకర్ బాబు కోరారు మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో శుక్రవారం ఆయన యు టి ఎస్ యాప్ వినియోగం గురించి ప్రయాణికులకు అవగాహన కల్పించి మాట్లాడారు. గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడకుండా సాధారణ రైల్వే టికెట్లను ప్రయాణికులు యాప్ ద్వారా చేసుకోవచ్చని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అంత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సి ఐ ఎన్ రాజు, ఎన్ సతీష్ టిటిఐలు దాశరధి, టివి రావు, హేమ కుమార్ సీసీటీసీ జవహర్లాల్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ భూముల సవరణ ఆపాలని ఆర్డీవోకి వినతిపత్రం




మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 9(నిజం చెపుతాం). వక్ఫ్ భూముల సవర్ణ ఆపాలని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏవైతే నల్ల చట్టాలను ప్రవేశపెట్టాలని చూస్తుందో ఆ చట్టాలకు వ్యతిరేకంగా ఈరోజు ఏఐఎంఐఎం నల్గొండ జిల్లా సహా కార్యదర్శి సయ్యద్ ఫారుక్ గారి ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో కేంద్రం కాని వాళ్ళ విధానాల పట్ల మార్పు చేయకపోతే తెలంగాణలోని నల్గొండ జిల్లా మిర్యాలగూడ నుండి ఢిల్లీ స్థాయి వరకు ఆందోళన మొదలుపెట్టడం జరగడం జరుగుతుంది. భారతదేశ వగ్ బోర్డ్ సంపద పెట్టుబడిదారు సంస్థలు అప్పగించడం పై వ్యతిరేకిస్తూ ఆర్డీవో గారికి వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బి.ఎం.పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య. ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఈ.సైదా నాయక్ రత్నం అంబేద్కర్ యువజన సంఘం. రాంబాబు తదితరులు పాల్గొనడం జరిగినది.

## నూతన మొబైల్ షాప్ ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్...



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 9(నిజం చెపుతాం). మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ కి చెందిన నీలం సురేష్ ఎఫ్ సి ఐ దగ్గర నూతన మొబైల్ షాప్ నీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ గారు. ఈ సంధర్భంగా భార్గవ్ గారు మాట్లాడుతూ సురేష్ నిర్వహించే వ్యాపారాన్ని అందరూ ప్రోత్సహించి వెన్ను దన్నుగా నిలవాలని, వ్యాపారంలో మంచిగా అభివృద్ధి చెందాలని కోరుతున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉదయ్ భాస్కర్,అమృతం సత్యం,గోంగటి సైధిరెడ్డి, కందగట్ల అశోక్, పాతూరి ప్రసాద్,తెలుకుంట్ల శేఖర్, సముద్రాల వినయ్, కోల నాగరాజు, అంగోతు చక్రి, అవుట శ్రీను, ప్రవీణ్,ఐల శ్రీను, కిరణ్,బద్ధుల శ్రీను, విజయ్, శ్రీకాంత్, యాదగిరి, అనిల్, హరీష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది, హ్యూమన్ రైట్స్ డిఫెందర్ హమీద్ షేక్

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 9 (నిజం చెబుతాం)

సేవా దృక్పథంతో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది, హ్యూమన్ రైట్స్ డిఫెందర్ హమీద్ షేక్ కోరారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ (టీహెచ్ సీఏఏ) , గ్లెన్ ఫీల్డ్ మల్లారెడ్డి బ్రెయిన్ హార్ట్ హాస్పిటల్ – హైదారాబాద్ వారు సంయుక్తంగా హైకోరు ప్రాంగణంలో మెగా హెల్త్ క్యాంపు ను నిర్వహించారు. ఈ క్యాంపు లో హమీద్ షేక్ పాల్గొని మాట్లాడారు. న్యాయవాదుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అహర్నిశలు ఆలోచిస్తోందని, ఆ దిశగా కృషి చేస్తోందని కితాబిచ్చారు. నిత్యం పని ఒత్తిడిలోనే నిమగ్నమయ్యే న్యాయవాదులంతా వారి యొక్క ఆరోగ్య సంరక్షణపై ప్రతేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆహార నియమాలను తూచా తప్పకుండా పాటించడంతో పాటుగా కొంతసమయాన్ని వ్యాయామం కోసం కేటాయించాలని కోరారు. తెలంగాణ హైకోర్టులో ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన మెడికల్ ఫీల్డ్ మల్లారెడ్డి బ్రెయిన్ హార్ట్ హాస్పిటల్ యాజమాన్యానికి, హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసిన టీహెచ్ సీఏఏ అధ్యక్షుడు ఏ.రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు దీప్తి, కార్యదర్శులు శాంతి భూషణ్ రావు, సంజీవ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, కోశాధికారి కట్టా శ్రావ్య, ఇతర సభ్యులకు హమీద్ షేక్ ధన్యవాదములు తెలిపారు.????చఏ హమీద్ షేక్

## క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ: మేకల ప్రమోద్ రెడ్డి



మునుగోడు ఆగష్టు 09 (నిజం చెపుతాం): యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగ మునుగోడు నియోజకవర్గంలోని స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అభ్యర్థి మేకల ప్రమోద్ రెడ్డి అధ్యక్షతన ఘనంగ యువజన కాంగ్రెస్ జేండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బిమనపల్లి సైదులు. మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అభ్యర్థి అబ్బనబోయిన రాము, మునుగోడు మండల యువజన కాంగ్రెస్ అభ్యర్థి బెల్లి పూర్ణ యాదవ్, బోయపర్తి ప్రసాద్, నక్క వెంకన్న, మని జల, మధగోని రిషి గౌడ్, మునుగోటి సాయి, పాలకురి మహేష్, దుబ్బ ప్రభాకర్, పందుల లక్ష్మన్, బోల్లం మహేష్ యాదవ్, ముంత హేమంత్, సంపత్, పగిల్లా చింటు, సోమగోని నవీన్, ఉపునూతల భాస్కర్. నకరికంటి సాయి, ధం రవి తదితరులు పాల్గోన్నారు..

## స్వచ్ఛధనం పచ్చధనం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




యాదగిగుట్ట,ఆగస్టు 9(నిజంచెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛధనం,పచ్చధనం కార్యక్రమంలో లో భాగంగా యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.ముందుగా వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.గ్రామం పారిశుధ్యం పట్ల చిత్తశుద్ధితో ఉండి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు.గ్రామంలో సాగు తాగు నీరు సరఫరా కోసం ట్యాంకులను ఏర్పాటు చేయడం క్లోరినేషన్ చేపట్టడం జరిగిందని,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దోమల నివారణ పట్ల కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీర్ల శంకర్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం,గుడిపాటి మధుసూదన్ రెడ్డి, గుండ్లపల్లి భరత్ గౌడ్, దుంబాల వెంకటరెడ్డి, శిఖ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమని లక్ష్మి జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 9 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి, జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా చేశారు.జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.కోమటిరెడ్డి లక్ష్మి,సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని పేదలకు,అనాధలకు ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ సమాజ సేవలో తమ వంతు సేవా దృక్పథంతో ఆదుకుంటున్న మానవతావాది అని ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు కరెంటోతు బిక్షపతి నాయక్,లు మాట్లాడుతూ చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రా రెడ్డి,మాజీ సర్పంచ్,కోన్ రెడ్డి నరసింహ్మా,రాచకొండ రమేష్,గుజ్జ పిఎసిఎస్ చైర్మన్ ఏర్పుల సుదర్శన్,యూత్ కాంగ్రెస్ నాయకులు చిలువేరు శంకర్,అందే నరేష్ యాదవ్,ఉప్పల నాగరాజు,సురేష్ యాదవ్,రెడ్యా నాయక్,చిలుకూరి శ్రీను,దూసరి వెంకటేష్ గౌడ్,విడెం సాయి కిషోర్,కడారి యశ్వంత్ యాదవ్,భద్దుల యాదగిరి, రేవనపల్లి గోపాలు,నేనవత్ లక్ష్మణ్ నాయక్,రాములు,కట్ట రాములు,లక్ష్మయ్య,దానయ్య, శ్రీనివాస్,బన్నీ,ఎల్లయ్య, చంద్రయ్య,ధర్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా యాత్ర బిజెపి

మునుగోడు ఆగష్టు 09(నిజం చెపుతాం): మునుగోడు మండల బిజెపి కార్యకర్త లా సమావేశం మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య అధ్యక్షత జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హర్ ఘర్ తిరంగా యాత్ర మండల ఇన్చార్జి జిల్లా ఉపాధ్యక్షులు సోమ నర్సింహ హాజరై మాట్లాడు తూ ఈ నెల 11 నుంచి 15 వరకు హర్ ఘర్ తిరంగా యాత్ర మునుగోడు మండలంలోని స్వాతంత్ర సమారమోధుల విగ్రహాలకు స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమం విజయం వంతం చేయాలని ప్రతి బూతులో ఇంటి పై జాతీయ జెండా ఎగురవేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు కంభంపాటి నర్సింహ, బిజెవైయం రాష్ట్ర నాయకులు బూతరాజు శ్రీహరి,మండల ప్రధాన కార్యదర్శిఅక్కెన పల్లి సతీష్, శ్రీనివాస్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య,పోలే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...

## గుడిసె దగ్ధమైన కుటుంబానికి బీజేపీ నాయకుల సాయం



రాజపేట,ఆగస్టు 9 (నిజంచెవుతాం)రాజపేట మండల కేంద్రంలోని జంగాల కాలనీ కి చెందిన చింతల ఐలయ్య నివాసం ఉంటున్న గుడిసె షార్ట్ సర్క్యూట్ అయ్యి పూర్తిగా దగ్గ%శీ% కాగా బుధవారం బీజెపి 100 వ, బూత్ అధ్యక్షుడు చిగుళ్ల బిరయ్య, బీజెపి మాజీ వార్డ్ సభ్యులు కోయ మధు సుమారు 3000 రూపాయల నెలకు సరిపడా వంటా సామగ్రి దుస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో చిగుళ్ల బిరయ్య,చింతల కృష్ణ,గొల్లన సురేష్ ,గుర్రం శ్రవణ్,మేకల మల్లయ్య,సిరిపంగ కుమారులు పాల్గొన్నారు.

## రాజాపేట లో ఘనంగా ఆదివాసి దినోత్సవం

ఆదివాసీల అభివృద్ధికి పాలకులు ప్రత్యేక చొరవ చూపాలి బీసీ నేత జూకంటి ప్రవీణ్,రాంజీ నాయక్ చౌహాన్ రాజాపేట, ఆగస్టు9 (నిజంచెపుతాం)అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా రాజపేట మండల కేంద్రంలో శుక్రవారం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంజీ నాయక్ చౌహన్ ఆధ్వర్యంలో నిర్వహించిరు.కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశ మూల వాసులైన ఆదివాసీల సమగ్ర అభివృద్ధికి ఐక్యరాజ్యసమితిలో అనేక తీర్మానాలు చేసి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలు చేయడం లేదన్నారు. దీని ఫలితంగా గిరిజన తెగలు అభివృద్ధికి ఆమడ దూరంలో నెట్టి వేయబడ్డాయన్నారు. అటవి సంపదను నమ్ముకుని జీవనం కొనసాగించే ఆదివాసి తెగలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.కార్యక్రంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాములు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్య నాయక్,బీజేపిగిరిజన మోర్చ రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్, బీజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్,ఎన్.ఎస్.యు.ఐ జిల్లా కార్యదర్శి రవీందర్ చౌహన్,మాజి ఎస్టీ సెల్ అధ్యక్షులు చందు,రమేష్ నాయక్, జితేందర్ నాయక్, గణేష్ నాయక్,సీత్యా నాయక్, బీజెపి సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## నారాయణపురం మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష ఎన్నికల పోటీ నుండి తప్పుకున్న ఉప్పల నాగరాజు



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 9 (నిజంచెపుతాం):గత కొన్ని సంవత్సరాలగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ విధేయుడుగా ఉంటూ 2019 జరిగినటువంటి ఎంపీటీసీ ఎలక్షన్లో నామినేషన్ వేసి పార్టీ ఆదేశాల మేరకు ఉపసంహరించుకున్నాడు.ప్రతిపక్షం లో వున్నా అధికారం లో వున్నా స్థానిక మండల కేంద్రంలో ఉంటూ వివిధ సమస్యల మీద పోరాటం చేస్తున్నాడు.మండల కేంద్రంలో ప్రతి సంక్రాంతి కి యువకులని ఉత్సాహపరుస్తూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ,ఉప్పల లింగస్వామి సహకారంతో క్రీడాకారులను ప్రోత్సహించి ప్రతి సంవత్సరం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఎలక్షన్లో ఏ బాధ్యత అప్పజెప్పిన బాధ్యతగ నిర్వహిస్తున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం వేచి చూస్తున్నారు.నామినేషన్ వేసిన అనంతరం నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకుల సూచన మేరకు పోటీ నుండి విరమించుకుంటున్నారు.రేపు జరగబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో యువతకు పార్టీకి సేవ చేసే నాయకున్ని ఎన్నుకోవాలని తెలిపారు.

## గుర్తుతెలియని శవం లభ్యం

మిర్యాలగూడ రూరల్ పోలీస్

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 9(నిజం చెపుతాం). 09-08-2024 రోజున ఉదయం 11 గంటలకు మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలోని ఖాళీ స్థలం గుబురు చెట్ల మధ్యన గల చనిపోయిన వ్యక్తి శవం లభ్యమైనది మృతుని ప్రక్కన ప్లాస్టిక్ చేతిలో సంచిలో ఒక లీటర్ మోనోక్రోటోపాస్ పురుగుల మందు డబ్బా కలిగి ఉంది సుమారు 15 నుంచి 20 రోజుల క్రితం అక్కడ చెట్ల కింద అతను ముందు తాగి ఏదో తెలియని కారణంతో త్రాగి అక్కడక్కడ చనిపోయి ఉండవచ్చు అని ప్రకాష్ నగర్ గణేష్ నగర్ కు చెందిన ఇద్దరు యువకులు ఆంగోత్ భరత్ మహమ్మద్ రఫీ అను వారు ఈరోజు అటువైపుగా వెళ్లి శవాన్ని గుర్తించి వార్డు కౌన్సిలర్ కమిలి 8 వ వార్డు గారికి సమాచారం ఇవ్వగా కౌన్సిలర్ గారు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు పరసి శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మిర్యాలగూడకు తరలించి గుర్తింపు గురించి భద్రపరచడం జరిగింది ఫుల్ చొక్కా లైట్ గ్రీన్ పూల డిజైన్ లుంగీ ధరించి ఉన్నాడు నల్గొండ నుంచి వచ్చిన క్లూస్ టీం వాళ్ళు శవాన్ని పరిశీలించడం జరిగింది

## హక్కులకై, సంస్కృతి రక్షణ కోసం పోరాడండి

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 9 (నిజం చెపుతాం)

దామరచర్ల గురుకుల పాఠశాలలో జరిగిన గిరిజన దినోత్సవ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు రవినాయక్, సీనియర్ నాయకులు పాపానాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 9 న జరుగుతున్న ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాలలో రాజకీయాలకు అతీతంగా గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా వివక్ష చూపుతున్నాయని ఆరోపించారు. ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని సైతం పరిగణలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి గిరిజన తెగల హక్కులను రక్షించడం, స్వయంపాలన, జీవన విధానం, సంస్కృతి,ఆచార వ్యవహారాలను గౌరవించడం, గిరిజనుల అభివృద్ధి, భాషల గుర్తింపు,విద్య,ఆరోగ్యం వంటి లక్ష్యాలను సాధించే దిశగా పాలక ప్రభుత్వాలు కృషిచేయాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చిందన్నారు.ఆగస్టు 9 ప్రపంచ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివాసి గిరిజన తెగలు తమ హక్కుల సాధన కోసం నినదించాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగస్టు 9వ తేదీన జరుగుతున్న ప్రపంచ హక్కుల దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## బంగ్లాదేశ్ దేశంలో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

చౌటుప్పల్,ఆగస్టు9 (నిజంచెపుతాం):

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకను మల్లేష్ యాదవ్ గార్ల ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ దేశంలో హిందువులపై జరుగుతున్న దాడుల నిరసిస్తూ హిందువులపై, హిందూ మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను, మారుణకాండను నిరసిస్తూ నిరసన ర్యాలీ చేశారు.ఈ కార్యక్రమంలో దోనూరు వీరారెడ్డి, దూడల భిక్షం గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకుని మల్లేష్ యాదవ్,సుర్వి రాజు గౌడ్,బాతరాజు సత్యం, బత్తుల జంగయ్య గౌడ్,ఆలే చిరంజీవి, ఉడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం,ఉబ్బు బుచ్చయ్య,కట్ట కృష్ణ, రాదారపు సత్తయ్య, సంపత్ సుధాకర్ రెడ్డి, దిండు భాస్కర్,పబ్బు వంశీ,పర్నె శ్రీనివాస్ రెడ్డి, తేలుకుంట్ల శ్రీధర్,నల్ల శివప్రసాద్,వరగంటి భాను ప్రకాష్,గోశిక నరహరి,శ్రీశైలం,రేఖ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దివ్యాంగురాలికి అండగా ఉంటా

మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 9 (నిజంచెపుతాం):

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన ఎదగాని భాగ్యమ్మ,పుట్టుకతోనే పోలియోతో రెండు కాళ్ళను పోగొట్టుకొని,మంచానికే పరిమితమైన పరిస్థితి ఈరోజు గ్రామంలో వివిధ కార్యక్రమాలకు హాజరైన సందర్భంలో కర్నె వద్దకు వచ్చి భాగ్యమ్మ తన కష్టాలను కుటుంబ స్థితిగతులను, బ్రతుకుతున్న విధానాన్ని తెలియజేసి ఆదుకోండి అని విజ్ఞప్తి చేసింది.వెంటనే మానవతా దృక్పథంతో దివ్యాంగురాలుకి కర్నె తక్షణ సహాయంగా 5,000,వేల రూపాయలను పార్టీ,నాయకులు,కార్యకర్తల ద్వారా భాగ్యమ్మకు పంపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ,గుండమల్ల సతీష్,చిలువేరు శంకర్,ఎర్రోళ్ల లింగస్వామి,సికిలమెట్ల ప్రభాకర్,రమేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం పరిసరాల ప్రాంతంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి..



35వ వార్డు కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 09(నిజం చెపుతాం)

పచ్చదనం స్వచ్ఛతనంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకం సామాజిక బాధ్యతగా గుర్తించాలి,పచ్చదనం స్వచ్ఛధనం కార్యక్రమంలో మొక్కలు నాటిన వార్డు కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ భువనగిరి టౌన్ ఆగస్ట్ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ పచ్చదనం కోసం చెట్ల పెంపకం సామాజిక బాధ్యతగా గుర్తించి పెంపకం చేయాలని 35వ వార్డు కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా భువనగిరి మున్సిపాలిటీలోని రవీంద్ర భారత్ నగర్, మాటూరి బస్తి లోని ప్రభుత్వ స్థలాలలో మొక్కలు నాటి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఈ సందర్భంగా కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి టీపీసీసీ డెలికేట్ నెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు

మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ కోసం జనాభాకు అనుగుణంగా మొక్కల పెంపకం చేపట్టాలని భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని అవగాహన కల్పించారు. ఇంటి ముందు మరియు పేరడీ ఖాళీ స్థలాల్లో మొక్కల పెంపకం చేపట్టి వాటిని సంరక్షించుకోవాలని కోరారు. నేటి యువత పుట్టినరోజు వేడుకలకు వృధా ఖర్చులు చేయకుండా ప్రతి జన్మ దినం రోజున సామాజిక బాధ్యతగా గుర్తించి వారి పేరిట ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ వంతు కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిలో ఆరోగ్యానికి వేపచెట్టు ఆదాయానికి టేకు చెట్టు ఆహ్లాదానికి కొబ్బరి చెట్టును పెంచుకోవాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ హమీద్ బాలరాజు వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు వెంటనే డబ్బులు చెల్లించాలి



ఆలేరు ఆగస్టు 9 (నిజం చెపుతాం)

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆలేరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో చౌడబోయిన పరశురాములు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంనికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ హాజరై మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు డబ్బులు రాక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందని,పెండింగ్లో ఉన్న బిల్లులు పని చేసిన వాళ్ల పేర్లు అప్డేట్ తీసుకోకపోవడం ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ ఎంపీడీవో ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉందనీ ఇప్పటికీ డబ్బులు రాక రోడ్ల పక్క చెట్లు పెట్టడానికి కార్మికులు పనిచేస్తున్న వారాల కొద్దిగా డబ్బులు రాకపోవడం తన కుటుంబాలలో పోషించుకోలేక సంఘ బంధాలు స్కూల్ ఫీజులు నిత్యవసర సరుకులు కొనలేని పరిస్థితి నెలకొందని ఇప్పటికైనా పని చేస్తున్న కూలీలకు తక్షణమే డబ్బులు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా రైతులకు ఎన్నికల ముందు రుణమాఫీ మాఫి చేయడానికి ప్రయత్నం జరుగుతున్న డేట్ కాకుండా జనవరిలో కొందరు తీసుకున్నారు.వాళ్ళ కూడా మార్పు చేసినట్టు చూడాలని ఈ ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గుండె మల్లయ్య,గుండె లక్ష్మి,బొడ్డు ఆంజనేయులు,పోతు ప్రవీణ్,ఆంజనేయులు,నాగమణి,పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛధనం- పచ్చదనం నిరంతర కార్యక్రమం- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 9 (నిజం చెపుతాం)

ఈరోజు మిర్యాలగూడ నియోజకవర్గంలో 5వ రోజు పలు చోట్ల నిర్వహించిన



స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ పట్టణంలోని బక్కల్వాడి ఉన్నత పాఠశాలలో ఫారెస్ట్ రేంజ్ అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.. అనంతరం మిర్యాలగూడ మండలం వెంకటాద్రి పాలెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి ఇంకుడు గుంతలు తీయడం జరిగింది .. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిలి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఐదు రోజుల స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమం విజయవంతం గా పూర్తి చేసిన అధికారులకు , ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమం కేవలం ఈ ఐదు రోజులు మాత్రమే కాకుండా నిరంతరం కొనసాగాలని ప్రతిఒక్కరూ మొక్కలు నాటడం బాధ్యతగా స్వీకరించాలని అన్నారు... ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## రాజపేటలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



రాజాపేట, ఆగస్టు 9 ( నిజంచెపుతాం) భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు హర్గర్ తిరంగా జెండా యాత్ర భాగంగా రాజపేట మండల కేంద్రంగా హర్గర్ తిరంగా కమిటీ సభ్యులు బూరెలశ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి సమావేశం మాట్లాడుతూ ప్రతి ఇంటిపైన తిరంగజండా ఆవిష్కరించాలని అదేవిధంగా 14వ తారీఖు నాడు మండల కేంద్రంగా జరిగే తిరంగా జండా యాత్ర లో ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు.ప్రతి ఇంటిలో దేశభక్తి పెంపొందించి ఆనాటి స్వతంత్ర పోరాటాలని స్ఫూర్తినిభావితరాలకు అందించాలని అఖండ భారత దేశంలో ఎన్నో ముక్కలుగా విడదీసిన మన ప్రజాస్వామ్యంతో ప్రపంచంలోనే అగ్రగామిగా విరాజిల్లుతున్న మన భారతదేశాన్ని ఎన్నో దేశాలు పొగుడుతున్నాయన్నారు.ప్రతి బూత్ లో 15వ తారీఖున జెండా ఆవిష్కరణ చేయాలని తీర్మానించడం జరిగినది.టౌన్ ఇంచార్జ్ లక్ష్మణ్,బూతు అధ్యక్షులు చిగుళ్ల బీరప్ప,సురేష్, ఉపేందర్, శ్రీను నాయక్, గవ్వల సిద్దేశ్వర్ బూరుగు శేఖర్ రెడ్డి,గణేష్ నాయక్,మార్కశివ కోయ మధు, సంఘం వేణు, సంజీవరెడ్డి, బండి సిద్ధులు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్ట్ గా సేవారత్న అవార్డు అందుకున్న గుర్రాల నాగరాజు




అవార్డు అందజేసిన బహుజన యుద్ధ నౌక ఎపూరి సోమన్న - హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్

చిక్కడపల్లిలోని త్యాగరాయ కళాభవనంలో ఎస్.ఎల్.పి,ఎస్.జే.ఆర్ సంస్థల ఆధ్వర్యంలో పురస్కారాలు పాల్గొన్న పలువురు సినీ ప్రముఖులు, గాయకులు,ఆధ్యాత్మిక వేత్తలు,కవులు, కళాకారులు,సినీ నిర్మాతలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగష్టు 9(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా మీడియా వృత్తిలో జర్నలిస్ట్ గా కొనసాగుతూ పలు ప్రింట్,అండ్ ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా సంస్థల్లో పని చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలపై పలు ప్రత్యేక కథనాలు రాస్తూ,సామాజికంగా,రాజకీయంగా ప్రజలను, యువతని చైతన్య పరుస్తు సేవలు అందిస్తున్నందుకు గాను యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గుర్రాల నాగరాజుకి ఉత్తమ జర్నలిస్ట్ గా సేవారత్న అవార్డు (పురస్కారం) లభించింది.ఈ అవార్డు ఎస్.ఎల్.పి చారిటబుల్ ట్రస్ట్, ఎస్.జే.ఆర్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో హైదారాబాద్ లోని చిక్కడపల్లిలో త్యాగరాయ కళాభవనంలో బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న,హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందనీ, నిజానికి జర్నలిజం వృత్తి అంటేనే కత్తిమీద సాములాంటిదని ఎన్నో ఒడిదోడుకులను నిత్యం ఎదుర్కొంటూ వార్తలు రాయాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు, జర్నలిస్ట్ అంటేనే సరైన వేతనం లేని కలం కార్మికులు వారికి ఇలాంటి అవార్డులతో అయిన గుర్తింపు ఇవ్వడం మా లాంటి ఎందరో జర్నలిస్టుల పనికి దక్కిన గౌరవంగా భావిస్తున్నాను అని అన్నారు. మీడియా రంగ ప్రయాణంలో గతంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలైన న్యూస్ టివి 99,ఎస్.ఎస్.సి న్యూస్ ఛానెల్,ఎస్ 10, ఇండియన్ హెరాల్డ్,కానుక దినపత్రిక,సామాజిక తెలంగాణ పత్రికలలో ప్రజా సమస్యలపై నిరంతర వార్త రచన,పలు ప్రత్యేక కథనాలు రాశానని ప్రస్తుతం క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ పత్రికలో కూడా పని చేస్తూ ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నానని తెలిపారు.రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్థానని అన్నారు.ఈ అవార్డులు అందించిన ఎస్.ఎల్.పి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ గాయకురాలు లక్ష్మి ప్రసన్న,ఎస్.జే.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ లు సినీ నిర్మాతలు సామ శ్రీధర్ గుప్తా,సర్ధార్ పంజాల వెంకటేశ్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగాపురం పద్మ,ప్రముఖ ఆధ్యత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి,ఐ.వి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ శానుర్ బాబా,తదితరులు పాల్గొన్నారు

## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



రాజపేట,ఆగస్టు 9(నిజంచెపుతాం) రాజాపేట మండల కేంద్రంలో ఇటీవల మరణించిన కొండెం సత్తమ్మ కుటుంబాన్ని శుక్రవారం గౌటే లక్ష్మణ్ పరామర్శించి,గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో పూసరాజు,వరిమడ్ల కనకయ్య,ఎర్ర గోకుల మల్లేష్,రామ్ గొల్ల శీను,జన్న శీను,ఎర్ర గోకుల అశోక్, కొత్త కనకయ్య, భాస్కర్ గౌటే, ప్రశాంత, గౌటే భాస్కర్, గౌటే కృష్ణ, గౌట్ అరుణ్, దార్ల నరేష్ పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే



అనంతగిరి, ఆగస్టు 9.(నిజం చెపుతా%శీ)

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం బొజ్జగూడెం తండాలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. మరియు నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం ఆమె మాట్లాడుతూ శ్రావణ మాసంలో దైవ కార్యక్రమాలు చేయటం పుణ్యం అని , ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షం గా ఉండాలి కోరుకున్నట్లు తెలిపారు.

## స్వచ్ఛ ధనం -పచ్చదనం 5 వ రోజు కార్యక్రమం




సూర్యాపేట్ ఆగస్టు 9 నిజం చెపుతాం న్యూస్

మాజీ మంత్రియులు సూర్యాపేట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశ ఆదేశాల మేరకు లిలి ఈరోజు ఒకటి ఒకటి వార్డులో డ్రైనేజీ ప్రోగ్రామ్ను నిర్వహించిన రాధిక కౌన్సిలర్ వేములు కొండ పద్మ సైదులు పేర్లు కొని సీజన్ వ్యాధుల పైన మలేరియా డెంగ్యూ వంటి ప్రభల నుండి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రతి శుక్రవారం అందరూ డ్రైనేజీ పాటించాలని వార్డు ప్రజలకు తెలియజేశారు మరియు స్థానికులతో మాట్లాడుతూ ఇళ్లల్లో వాడే కుండీలలోని నీటిని నిల్వ ఉంచకూడదు గావు మరియు ఇళ్లల్లో ఉన్న టైలర్ లో నుంచి నీరు తొలగించాలని ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద పరిశుభ్రత పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఈ వార్డు ఆఫీసర్ గౌతమ్ మరియు ఆశ కార్యకర్త సునీత రాపి గణిత మున్సిపల్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు

## ఎల్లుండే (ఆదివారం ) బోనాలు:-

సూర్యాపేట పట్టణ ప్రజలకు విజ్ఞప్తి...11-8-2024 ఆదివారం రోజున శ్రీ శ్రీ శ్రీ ఊరలిలిసూర్యాపేట ఆగస్టు 9 నిజం చెపుతాం న్యూస్

ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ జరుపుటకు కమిటీ నిర్ణయించడం జరిగినది.. కావున పట్టణ ప్రజలు ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు మరియు పట్టు వస్త్రాలు మొక్కులు సమర్పించి అమ్మవారి కృప కు పాత్రులు కావాల్సిందిగా విజ్ఞప్తి. ఇట్లు శ్రీ శ్రీ శ్రీ ఊర ముత్యాలమ్మ దేవస్థాన కమిటీ కృష్ణా టాకీస్ దగ్గర ముత్యాలమ్మ గుడి బజార్


## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్

మద్దిరాల ఆగస్ట్ 9 (నిజం చెపుతాం)

నేటి మొక్కలే రేపటి వృక్షాలు పర్యావరణ పరిరక్షణ తక్షణ కర్తవ్యం అంటూ ముందుకు వెళుతున్న తుంగతుర్తి శాసన సభ్యులు మందుల.

సూర్యాపేట జిల్లా... మద్దిరాల మండల కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మద్దిరాల తాహసిల్దార్ కార్యాలయం లో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులు తోపాటు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనంతరం వారు మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి ముందంజలో ఉంటానని అదేవిధంగా నూతనకల్ మద్దిరాల ఉమ్మడి మండలాలకు కలిపి ఒక జూనియర్ కాలేజీ తీసుకొస్తానని మండల కేంద్రానికి ఎస్బిఐ బ్యాంకు తీసుకొచ్చే విధంగా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు వీటితోపాటు మండల కేంద్రంలో మండల గ్రామాలకు సంబంధించిన రైతులకు పేదలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులో ఉండాలని తక్షణమే జిల్లా వైద్యాధికారి తో మాట్లాడి వీలైనంత త్వరగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు మొదలుపెడతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమిన్ సింగ్. మండల్ డెవలప్మెంట్ అధికారి సత్యనారాయణ రెడ్డి ఏవో ఏపీవో తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధిని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశాను ప్రకారం

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 9 నిజం చెపుతాం

వెంపటి గ్రామానికి చెందిన తునికి మహేష్ 60 వేల రూపాయలు మరియు కొత్తగూడెం గ్రామానికి చెందిన గొల్లపల్లి అంజయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందించడం జరిగింది.. పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, టౌన్ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, సీనియర్ ఉద్యమ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, పెద్ద బోయిన అజయ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్లా శంకర్, కొండ రాజు, బత్తుల జలంధర్ గౌడ్, బొంకూరి రంజిత్ ప్రవీణ్ రెడ్డి, మాజీ అన్నారం సర్పంచ్ అనుక్, కటకం సూరయ్య , హరేష్ , కుంబం మహేష్పాల్గొన్నారు...

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను... పాటించాలి



ఆరోగ్య విస్తరణ అధికారి రవికుమార్

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 9 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రంలో అన్నారం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అన్నారం నందు వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పై ఆరోగ్య విస్తరణ అధికారి రవి కుమార్ మాట్లతు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రతలు తీసుకోవాలని, వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధులు ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని, ముఖ్యంగా ఈ వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే ఆస్కారం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అవగాహణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నారం జెడ్ పి హెచ్ ఎస్, హెచ్ఎం సునీత రాణి, హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, రజిత ,నాగమణి ఉపాద్యాయులు, మరియు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం లో భాగంగా అన్నారం గ్రామ సెక్రటరీ దుండి రమేష్ ఆశ కార్యకర్తలు రామ, లీలమ్మ, మేరమ్మ, బుర్ర పద్మ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారులి

## తుంగతుర్తిలో ఘనంగా 64 వ జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 9 నిజం చెపుతాం

జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చజాతీయ స్థాయి చప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా తుంగతుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుంగతుర్తి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగిందిఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ చకొండా రాజు మాట్లాడుతూ యువజన విద్యార్థి సమస్యలను జాతీయస్థాయిలో వాళ్ళ తరపున ప్రతినిధిగా నడిచే వారధిగా యువజన కాంగ్రెస్ పనిచేస్తుందన్నారు దివంగత శ్రీమతి ఇందిరాగాంధీ 1960 లో స్థాపించింది ఈ దేశంలో అత్యధికంగా యువజన విభాగంలో ఆర్గనైజేషన్ చేసే సంస్థగా గుర్తింపు ఉంది త్వరలో జరిగే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం లో తెలంగాణలోనే అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయడానికి యువజన కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని అన్నారుఈ కార్యక్రమంలో తుంగతుర్తి టౌన్ కాంగ్రెస్ పార్టీ ఉప్పుల రాంబాబు,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, పెదబోయిన అజయ్ కుమార్, భాష బోయిన వెంకన్న, పప్పుల హరీష్, తప్పెట్ల శంకర్, బొంకూరి రంజిత్, బత్తుల జలంధర్, కుంభం మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

## బదిలీలు, పదోన్నతిపై వెళ్లిన ప్రభుత్వఉపాధ్యాయులకు వీడ్కోలు శాలవాలతో సన్మానించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ ఎల్ శ్రీనివాస్.




నేరేడు చర్ల 9(నిజం చెపుతాం న్యూస్): రూరల్.

నేరేడుచర్ల మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికలదిన్నె నుండి ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులలో వ్యాయామ ఉపాధ్యాయుడు బత్తిని హుస్సేన్, హిందీ ఉపాధ్యాయురాలు మహమ్మద్ యాస్మిన్ లకు పాఠశాల నుండి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీలు, పదోన్నతులు సర్వసాధారణంగా ఉంటాయని ఏ పాఠశాలలో పనిచేసిన కూడా ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం వీడ్కోలు పొందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.రాఘవరెడ్డి, ఎల్.గోపయ్య, కె.ఆర్. శ్యాంసుందర్ రావు, కె.యాదయ్య, ఎస్.అనిల్ కుమార్, కె.సైదులు, డి.ఏసుపాదం, బి.లింగయ్య, నవీన్ కుమార్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జ గూడెం తండాలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట

కోదాడ, ఆగస్టు 09 (నిజం చెపుతాం)



సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం ఆలయాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం అనంతగిరి మండలం పరిధిలోని బొజ్జ గూడెం తండాలో లక్ష్మీనరసింహస్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట , ధ్వజస్తంభం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలోనే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, కొండపల్లి వాసు, దేవాలయ ధర్మకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిసరాల పరిశుభ్రతను చూసుకోవాలని. ..



డెంగ్యూ మలేరియా వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలి.

నేరేడుచర్ల 9(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 8 వార్డులో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది పాత నేరేడుచర్ల శాంతినగర్ బొట్యానికుంట రామాపురం కోట్లగడ్డ గ్రామాల్లో వీధి వీధి తిరుగుతూ ఇండ్లలో నిల్వ ఉన్న మురుగు నీటిని తొలగించాలని పాత్రలలో నిల్వ ఉన్న నీరును పారిపోయారని అట్లా చెయ్యకపోతే ఆ మురుగు నీళ్లలో పాత్రల్లో దోమలు గుడ్లు పెట్టి దోమలు వ్యాప్తి చెంది ఆ దోమలు కుట్టుట వలన మలేరియా టైఫాయిడ్ డెంగు జ్వరాల బారిన ప్రజలు పడతారని వార్డు ఆఫీసర్ ఎస్ కే నజీర్ అన్నారు దోమలను పుట్టకుండా కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛదనం పరిశుభ్రతను కాపాడుకోవాలని ప్రస్తుత వర్షా కాలంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని తమ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలోఆర్పి శివలక్ష్మి కొదమ గుండ్ల నగేష్ ఆవుల రాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి .




ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి భాను వినోద్ కుమార్.

నేరేడుచర్ల 9/ నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలి పేద మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్య అందనీ ద్రాక్ష లాగా మారింది. స్థానిక జూనియర్ కళాశాలలో 200 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ కూడా విద్యార్థులు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు లేక నైట్ లేక విద్యార్థులు ఇబ్బంది పడతా ఉన్నారు కనీస త్రాగునీరు గూడ లేని పరిస్థితి ఉందన్నారు. అలాగే బాలురకు మరుగుదొడ్లు, టాయిలెట్ రూమ్లు లేక విద్యార్థులు ఇబ్బంది గురవుతున్నారు. అలాగే దూర ప్రాంతం, పల్లెటూర్ల నుంచి అనేకమంది విద్యార్థులలో ఈరోజు బస్సులో రావడం జరుగుతుంది. అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి అలాగే సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలన్నారు, రాష్ట్ర ప్రభుత్వ బలోపేతం చేస్తామని చెప్పి ఈరోజు విద్య పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని చెప్పి వారు కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు అభి, నేరేడుచర్ల టౌన్ కమిటీ సభ్యుడు సాయి వరుణ్ వినయ్ గోపి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## కోనో కార్పస్ చెట్లను తొలగించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతిపత్రంతో కోరినమండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భార్గవ్ సైదులు.



నేరేడు చర్ల 9/నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల నుండి దాచారం వరకు రోడ్డు మార్గం ఇరువైపులా నాటినటువంటి కోనో కార్పస్ చెట్లను తొలగించాలని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు నేరేడుచర్ల ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి కి వినతి పత్రంతో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కోనో కార్పస్ చెట్లను అధిక సంఖ్యలో నాటడం వలన అవి ఆక్సిజన్ విడుదల చేయక ఈ చెట్టు ఉన్న ప్రాంతంలో ఆక్సిజన్ లెవెల్స్ పూర్తిగా తగ్గిపోయి విషవాయువుని విడుదల చేస్తుందని ఆయన అన్నారు. ఈ చెట్ల పై శాస్త్రవేత్తలు అనేక అధ్యయనాలు జరిపి ఈ చెట్లు మనుషుల మధ్య పెరగడం చాలా ప్రమాదకరమని వారు ధ్రువీకరించారని ఈ చెట్ల గాలి పీల్చడం వలన శ్వాస సంబంధమైన జబ్బులు వస్తాయని ఆయన అన్నారు. కోనో కార్పస్ మొక్కలు నాటిన మొక్కే నేడు మానై మహా వృక్షం అయిందని కోనో కార్పస్ వృక్షాల వల్ల తరచు వాయు కాలుష్యం ఏర్పడి సమాజానికి ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించుటయే కాక మనుషులకు చాలా ప్రాణాంతకరమైన వాయువును విడుదల చేస్తుందని ఆయన అన్నారు. కోనో కార్పస్ చెట్ల సమూహాన్ని గుర్తించి వాటిని తొలగించే మార్గం చేపట్టాలని నేరేడుచర్ల ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి కి వినతి పత్రంతో కోరారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపంగా అజయ్ కుమార్ , పెంచికల్ దిన్నె గ్రామ శాఖ నాయకులు నాయన సైదులు , ఎల్ల బోయిన మధు , యమ గాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ పండుగ బోనమెత్తిన మహిళలు.

పాత నేరేడుచర్ల గ్రామంలో. నేరేడుచర్ల 9(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు పాత నేరేడుచర్ల లో అత్యంత వైభవంగా శ్రావణ శుక్రవారం మొదటి వారం కావడంతో ఘనంగా బోనాలు ముత్యాలమ్మ పండుగ ముత్యాలమ్మ కు బోనం పెట్టి అత్యంత వైభవంగా పండగను జరుపుకున్నారు గ్రామంలోని బొడ్రాయి దగ్గర బైండ్ల వారి తోటి కథలు చెప్పుకొని బొడ్రాయి దగ్గర పూజా కార్యక్రమాలు చేసి తెల్లవారుజాము నుంచే మేకపోతులను బలిస్తూ ముత్యాల అమ్మవారి దగ్గర బలిస్తూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని రైతులు ఆనందంగా అందరి కుటుంబాలు ఉండాలని ముత్యాలమ్మవారిని ప్రజలు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉదయం బోనం వండుకొని ముత్యాలమ్మ గుడి దగ్గరికి వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించి ముత్యాలమ్మ వారికి కోట మైసమ్మ గారికి మిగతా దేవతలందరికీ బోనం పెట్టి మొక్కలు చెల్లించుకున్నారు నేరేడు చర్ల గ్రామంలో వర్షాలు బాగా కురవాలి పంటలు బాగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ముత్యాలమ్మ వారినికోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ఒకటో వార్డ్ కౌన్సిలర్ కొణతం చిన్న వెంకటరెడ్డి కొదమగుండ్ల సరిత నగేష్ పెద్దలు రైతులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ముత్యాలమ్మ పండగను విజయవంతంగా చేసుకున్నారు.

# కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో.. సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన సిపి

రామగుండం ఆగస్టు 9, నిజం న్యూస్. నిందితులకు శిక్ష పడటం లో కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనది. భాదితులకు న్యాయం జరిగేలా, పోలీస్ పై నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్కరు పనిచేయాలి : పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్షలు పడుటకు కృషి చేయాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) అన్నారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిదిలోని పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో కమీషనరేట్ లో సిపి గారు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ... కోర్టు కానిస్టేబుల్ కోర్టు కేలండర్ తయారు చేసుకోవాలని, నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని సూచించారు. పెండింగ్, పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు.కోర్ట్, వారెంట్స్ ,సమన్స్, ఎం సి ఎస్ వర్టికల్స్ గురించి పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న కోర్ట్ కానిస్టేబుల్ అధికారులు తమ విధిలో భాగంగా ఎప్పటికప్పుడు ఎన్.బి.డబ్లూ.(నాన్ బేలబుల్ వారెంటులను) క్రమం తప్పకుండా అమలు పరిచి నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషిచేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, నేర రహిత సమాజముగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్షపడే విధంగా కోర్టు డ్యూటీ పోలీసు సిబ్బంది శ్రమించాలని, ఇందుకోసం ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు కానిస్టేబుల్ ప్రత్యేక శ్రద్ధ, బాధ్యత తీసుకోవాలని సూచించారు.కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు నందు డిపాజిట్ చేయాలి.కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కోర్ట్ క్యాలెండర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని మరియు కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని, కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో ( కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్) లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు. కోర్టు నందు ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా వుంటుందని తెలిపారు.భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భాదితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని సూచించారు.అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్,స్ఎపెషల్ఆ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు , ఎసిపి ప్రతాప్,సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి ,పెద్దపల్లి,మంచిర్యాల జోన్ ల కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆలయం వద్ద చేతిపంపు ఏర్పాటు

**- పనులను పరిశీలించిన కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి**



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 09 నిజం న్యూస్ మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయంలో శుక్రవారం చేతి పంపును ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర కుమారి, వైస్ చైర్మన్ మధు రెడ్డి బుచ్చిరెడ్డి ల కృషితో కమిషనర్ స్వామి ఆలయంలో నిరుపయోగం గా ఉండి మరమ్మతు కు నోచుకోని చేతిపంపును వినియోగం లోకి తీసుకు వచ్చేదుందుకు చర్యలు తీసుకున్నారు. భక్తులకు తాగునీళ్ల ఏర్పాటును చేశారు. ఈనెల 11న జరగనున్న ముత్యాలమ్మ పండుగ వేడుకలకు కమిషనర్ తాగునీళ్ల ఏర్పాటు తో పాటు ఆలయం లో పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు.

# పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల వరుస దాడులు



రామగుండం ఆగస్టు 9,నిజం న్యూస్.మంచిర్యాల జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి సమయంలో పేకాట స్థావరం పై దాడి చేసి రహస్యంగా పేకాట ఆడుతున్న 7 మందిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు రూ.6500/-(ఆరువేల ఐదు వందలు) నగదు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జిల్లా మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధి అశోక్ రోడ్ లోని ఒక ఇంట్లో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ మరియు సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి 7గురు వ్యక్తులు, మరియు 6500/- రూపాయల నగదు, ఆరు మొబైల్ ఫోన్లు, పేక ముక్కలు పట్టుకోవడం జరిగింది.

**నిందితుల వివరాలు...**

1) మహమ్మద్. అజీమ్, తండ్రి పేరు చాంద్‌ఫాషా, 32, ముస్లిం, రెక్సిన్ పని, అశోక్ రోడ్, మంచిర్యాల్2)ఓదెల.సంతోష్ తండ్రి పేరు, నర్సయ్య, 31 సంవత్సరాలు ,మేరా, డెకరేషన్ పనిఆర్/ఓ అశోక్ రోడ్, మంచిర్యాల్3) ఎమ్ డీ.అల్తాఫ్, తండ్రి పేరు సలాం. 30 సంవత్సరాలు,కులం:ముస్లిం, పెయింటింగ్ పని, అశోక్ రోడ్ ఆఫ్, మంచిర్యాల.4.తాని మహేందర్ తండ్రి పేరు, మల్లయ్య32 ఇయర్స్ ,కాపు , కూలీ,అశోక్ రోడ్, మంచిర్యాల 5.ఎమ్ డీ.ఇసాక్, ఫాథర్ ,లయక్, 36 ఇయర్స్ ,ముస్లిం, రెక్సిన్ వర్క్ ఆర్/ఓ ,అశోక్ రోడ్, మంచిర్యాల .6.ఎమ్ డీ.రఫిక్, ఫాథర్, ఖాసిం వయసు. 47 ఇయర్స్, ముస్లిం, ఆటో డ్రైవర్, ఆర్/ఓ,అశోక్ రోడ్, మంచిర్యాల 7.గగ్గురి కిరణ్ కుమార్ , సన్నాఫ్, సత్తయ్య , వయసు 36,రేడియం వర్క్, అశోక్ రోడ్ మంచిర్యాల.పట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు, మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరిగింది.దాడులు

# రామగుండం నగరపాలక సంస్థలో..స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం




రామగుండం ఆగస్టు 9,నిజం న్యూస్.ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా.. ప్రభుత్వం స్వచ్ఛదనం %-%పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తున్నదని, రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం %-%పచ్చదనం కార్యక్రమం ముగింపు సందర్భంగా.. శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ర్యాలీ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట పచ్చ జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలుష్య%శీ% ఎక్కువగా ఉండే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఆక్సిజన్ అందించే చెట్లను పెంచడం ప్రతి ఒక్కరూ, భాద్యతగా భావించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని అంటువ్యాధుల వ్యాప్తికి కారణమయ్యే దోమలు,ఈగలను నివారించడానికి నగర పాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమానికి ప్రజల%శీ%తా సహకరించాలని కోరారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేసిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బందికి ,ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమాల్లో భాగంగా ఐదు రోజుల పాటు ప్రతి రోజూ ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆఖరి రోజైన శుక్రవారం అవగాహన ర్యాలీ , మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.మున్సిపల్ సిబ్బంది ,స్వశక్తి మహిళల సహకారంతో డివిజన్ లలో డ్రై డే పట్ల ప్రజలకు అవగాహన కల్పించి నిలువ ఉన్న నీటిని తొలగించడం తదితర కార్యక్రమాలతో పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆద్వర్యంలో.. జ్వర సర్వే కూడా.. చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దడానికి ప్రజలు ఆరు బయట చెత్త పడవేయకుండా మున్సిపల్ వాహనాలకు ఇచ్చి సహకరించాలని అలాగే నగరంలో పచ్చదనం పెంపొందడానికై మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ కార్యాలయం నుండి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం వరకు మెప్మా, నగర పాలక సంస్థ , అటవీ శాఖ అధికారులు ,సిబ్బంది , ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపన్యాసకులు , విద్యార్థినీ విద్యార్థులు , ఎన్ సి సి ,ఎన్ ఎస్ ఎస్ క్యాడెట్లు ర్యాలీ గా తరలి వెళ్ళి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. నగర మేయర్ బంగి అనిల్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ , స్థానిక అటవీ శాఖ అధికారి రహమతుల్లా ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా , బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంజీవయ్య , నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలి%శీ%గు, సెక్రెటరీ రాజు , ఇ ఇ రామన్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా టి ఎం సి ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే రోడ్డు పనులు చేపట్టాలి






**- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ (పెద్ద చంద్రన్న) ఆధ్వర్యంలో బంచరాయితండ రోడ్డు కై గ్రామస్తుల నిరసన.**

**- నడవలేక అవస్థలు పడుతున్న బంచరాయితండ గ్రామస్తులు.**

కురవి,నిజంచెపుతాం,ఆగస్టు,09:మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ లో బురుద మయంగా మారిన రోడ్డును తక్షణమే నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ.....బంచ రాయి తండాలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వరకు రోడ్డు బురదమయంగా మారింది.లిఫ్ట్ వద్దకు,చుట్టు పక్కల ఉన్న పొలాలు,చేల వద్దకు వెళ్లాల్సిన రైతు లు బురదరోడ్డుపై నడవలేని పరిస్థితిలో ఉన్నారు.బురదలో నడవాలంటే నరకాన్ని అనుభవిస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో బంచరాయి తండా నుంచి లిఫ్ట్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ఎన్డీఎఫ్ నిధు లు రూ.80 లక్షలు మంజూరు చేశారు.2023 అక్టోబర్ 4వ తేదీన అప్పటి మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.అప్పటి నుంచి నేటి వరకు లిఫ్టు వెళ్లే మార్గంలో పనులు పూర్తి కాలేదు. దీంతో రైతులు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది.లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆధారంగా అక్కడి రైతులు పంటలను సాగు చేస్తున్నారు.వర్షాకాలం కావడం,ఇటీవల వరుసగా వర్షాలు కురుస్తుండడం తో రోడ్డంతా బురదమయంగా మారిపోయింది.సకాలంలో పూర్తి కావాల్సిన పనులు పెండింగ్లో పడి పోవడంతో అధికారులు పట్టించుకున్న పాపనపోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బీటీ రోడ్డు పనులు మొదలు పెట్టి త్వరితగతిన పనులు పూర్తి చేసి రైతుల బాధలు తీర్చాలని కోరుతున్నారు.అనేక అవస్థలు పడుతూ నడుస్తున్న గ్రామ ప్రజలు మోకాలబంటి బురదలో నడుచుకుంటూ పోవడం ఒక నరక యాతన అనుభవిస్తున్న తీరు.ఈ బురదలో ప్రతి రోజు నడవడం వలన అనారోగ్య పాలు అవుతున్నారు. నిరుపేదలు రెక్కాడితే డొక్కాడే పరిస్థితిలో బురదలో నుండి నడవడం మూలాన సీసా ముక్కలు ముళ్ళు గుచ్చుకోవడం బురదలో విష పురుగులు కాట్లు కాటు వేయడంతో హాస్పటల్ పాలో అవుతున్నారు.80 వేల లక్షల రూపాయలతో కూడిన రోడ్డు 10 నెలలు కావస్తున్న గుత్తేదారు గార్లపాటి వెంకటరెడ్డి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడం వల్ల ప్రజలు తమ నిరసన తెలుపుతూ ఆందోళన చేయడం జరిగింది. తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి బుత్యదారితో రోడ్డు పనులను చేపట్టే విధంగా చర్యలు గైకొనాలని బంచరాయితండ గ్రామ ప్రజలు ప్రభుత్వానికి కోరారు.లేనియెడల భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించి ఉన్నత అధికారుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్ కే బాబన్న, అరుణోదయ నాయకులు పాపన్న,పిడిఎస్యు నాయకులు బానోత్ ద ే ఎ ే ం ద ్ ం ్ , ఆ వ ు , ఎ ం క ్ న ు , సునీత,బీక్కు,అనుసూర్య,పార్వతి,కమ్లి,బుజ్జి,అచ్చాలి, జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

# కురవి మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకుల ప్రిన్సిపాల్, వార్డెన్లను సస్పెండ్ చేయాలి

**- పిల్లలకు పురుగుల అన్నం పెడుతున్న వైనం.**

**- గిరిజన విద్యార్థులని నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్, వార్డెన్స్.**

**- తక్షణమే స్పందించాలి జిల్లా కలెక్టర్.**

**- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో -కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు.**




కురవి,నిజంచెపుతాం,ఆగస్టు,09:ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకులం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ..మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఏకలవ్య గురుకులంలో విద్యార్థులకు గత నాలుగు రోజుల నుంచి పురుగులు అన్నం పెడుతున్నారు.విద్యార్థులు అన్నం తినలేక ఉపవాసంతో పస్తులు ఉంటున్నారు.విద్యార్థులకు సమయనుగుణంగా భోజనం పెట్టకుండా రాత్రి 10 గంటలకు భోజనం పెడుతుంటే విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు.మరియు హాస్టల్లో వాష్రూమ్స్ లో వాటర్ లేకపోవడం తీవ్ర ఇబ్బందిగా మారింది.ఇతర రాష్ట్రం నుంచి వచ్చిన ఉపాధ్యాయ బృందం విద్యార్థులపై ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తున్నారు.విద్యార్థులపై వార్డెన్లు బండ బూతులు తిడుతూ కొడుతూ ఇబ్బందులు పెడుతున్నారు.,దీనిపై ప్రిన్సిపల్ కి విద్యార్థులు చెప్పడంతో విద్యార్థులపై ప్రిన్సిపల్ మీరు లంబడి జాతి వారు.మీ ప్రవర్తన అలానే ఉంటుంది అని పిల్లల పై అనుచిత వాక్యాలు చేస్తున్నారు.మేము గిరిజన బిడ్డలుగా పుట్టడం నేరమా అని పిల్లలు వాపోతున్నారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఫిర్యాదు అవ్వడంతో తల్లిదండ్రులు హాస్టల్లో ఉన్న తమ పిల్లల పరిస్థితి చాలా భయాందోళనగ ఉందని వాపోతున్నారు.అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులు ఏఎన్ఎం కి అనేక సార్లు చెప్పిన పట్టించుకోకపోవడం గమనర్వంగా మారింది. మరియు తల్లిదండ్రులు హాస్టల్లో తమ పిల్ల దగ్గర సమస్య తెలుసుకోవడానికి వస్తే లోపటికి రానివ్వము,వారం తరువాత రాండి అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.గేటు దగ్గర వాచ్మెన్ కూడా పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు.కావున ఏకలవ్య గురుకులంలో ప్రిన్సిపల్,వార్డెన్స్,ఏఎన్ఎం,వచ్మెన్ ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని.,దీని పై జిల్లా ఆర్ సిఓ కలెక్టర్ స్పందించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షులు కొలిపాక వీరేందర్. నాయకులు గణేష్,కిరణ్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగులచవితి వేడుకలు

**- రోడ్డు సరిగా లేక ఇబ్బంది పడ్డ భక్తులు**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 9(నిజం న్యూస్ )ప్రజలకు, నాగులకు విడిపోని చెలిమి ఉంది. క్రూరప్రాణి అయిన నాగులను ఆస్తులుగా భావించి పాటలు పాడుకుంటుంటారు. వాటికి సలహాలు కూడా ఇస్తుంటారు. నైవేద్యం పెడతారు. నాగులు పుట్టలలో నివసిస్తాయి. కార్తీక శుద్ధ చవితినాడు ఉదయాన్నే లేచి స్నానాదికాలు ముగించి పూజకు సిద్ధమవుతారు. నాగ ప్రతిమ లేదా గోడపై నాగ ఆకారాన్ని చిత్రించి పూజిస్తారు. తరువాత పుట్ట ఉన్న ప్రాంతానికి వెళతారు. పుట్టలో పాలు పోసి నాగులకు చలిమిడి, నువ్వుల ఉండలు నైవేద్యంగా పెడతారు. పుట్టమట్టిని కొంచెం తీసుకుని చెవులకు పెట్టుకుంటారు. ఆ మట్టిని పుట్టబంగారం అనే గొప్ప పేరుతో పిలుస్తారు. సాధారణంగా పుట్టలలో నాగులుంటాయని భావిస్తారు. పుట్టల అడుగు భాగాన చాలా దూరం వరకు సొరంగమార్గం ఉంటుంది. ఆ మార్గంలోనే నాగులుంటాయి. మహిళలు పుట్టలలో పాలుపోయడం వలన అక్కడ ప్రాంతం చల్లగా మారిపోతుంది. ఆహారాన్ని అన్వేషించుకుంటూ అక్కడికి వచ్చిన ఎలుకలు, కప్పలు నాగులకు ఆహారమవుతాయి అని పెద్దల మాట.పూజ అయిపోయి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత ఆ రోజంతా ఉపవాసముంటారు. తరగని కూరలతో ఆహార పదార్థాలను తయారుచేసి స్వామికి నివేదన చేసి ప్రసాదాన్ని భుజించినట్లయితే స్వామి అనుగ్రహం వల్ల అనారోగ్యాది బాధలు తొలగిపోతాయి. చెవికి సంబంధించిన దోషాలు తొలగిపోతాయని నమ్మకం. నర్సంపేట లో ఉన్న దేవాలయానికి వెళ్ళాలి అంటే భక్తులు రోడ్డు మార్గం లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.రోడ్డు బాగు చేసి భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు మరియు రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జయముఖీ లో బీటెక్ లాటరల్ ఎంట్రీ విద్యార్థులకు అవగాహన సదస్సు



చెన్న రావుపేట రిపోర్టర్ ఆగష్టు 9(నిజం న్యూస్ )స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాల లో తేదీ 09-08-2024 శుక్రవారం రోజున కళాశాల ఆవరణలో ముఖ్య అతిధి కళాశాల యాజమాన్యం శ్రీ చంద్రశేఖర్ రెడ్డి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. %గా%.శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి బీటెక్ ద్వితీయ సంవత్సరం లోకి ప్రవేశం పొందిన సుమారు 100 వి ద ా ్య ం ్ ధ ల క ్ ు ఓరియంటేషన్ కార్యక్రమం ప్రారంభించారు ప్రపంచంలో మారుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నూతన టెక్నాలజీని పెంపొందించుకుంటు ఎంచుకున్న రంగాల్లో రాణించా లని ముఖ్య అధితి కళాశాల యాజమాన్యం శ్రీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన ప్రతిభను కానబర్చితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, చదువుకు పరిమితం కాకుండా సాంస్కృతిక, క్రీడ రంగంలో కూడా రాణించాలని తెలిపారు. విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకొని ఎంచుకన్న రంగంలో రాణించాలని, కళాశాల స్థాయిలోనే సాంకేతిక మెళుకువలను నేర్చుకోవాలని, సర్టిఫికేషన్ ప్రోగ్రాం చెయ్యడం ద్వారా సులభంగా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని , అకాడమిక్ రూల్స్ మరియు రేగులేషన్స్ పవర్ పాయింట్ ప్రసెంటషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యజమానులు శ్రీ చంద్రశేఖర్ రెడ్డి , కళాశాల వైస్ ప్రిన్సిపల్ %జూ%. శ్రీనివాసరావు, ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ శ్రీ రామ్, విభాగ అధిపతులు ,హమీద్ పాషా, అనిల్,జవహర్, సంధాని,వివిధ విభాగ అధిపతులు, , అధ్యాపక బృందం మరియు నూతన విద్యార్థులు పాల్గొన్నారు..

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.88 వేల చెక్ అందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్**



చెన్న రావుపేట రిపోర్టర్ ఆగష్టు 9(నిజం న్యూస్ )నిరు పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ రూ.88 వేల చెక్ ని ఈ రోజు వివిధ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అందించారు....చెన్నారావుపేట మండలం శంకరం తండా గ్రామ మాజీ ఉప సర్పంచ్ భూక్య శోభన్ కి రూ.36 వేలు చెరువు కొమ్ము తండా వినోద కి రూ.16 వేలు తిమ్మరహేన్ పహాడ్ గ్రామానికి చెందిన అరుణ కి రూ.20 వేలు అడ్డ బాట తండా కి చెందిన బుజ్జి కి రూ.16 వేలు అమీనబాద్ తండా కి చెందిన రూప్లి కి రూ.20 వేల చెక్కులను అందించారు. వీరు అంతా గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురై ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి సహకారంతో నేడు రూ.88 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకి అందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలను ఆదుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధుసూదన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ మాజీ సర్పంచ్ బద్రు నాయక్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ళపెల్లి నర్సయ్య గౌడ్ బొంత శ్రీను కుండే కుమారస్వామి జోరు వీరయ్య హనుమా నాయక్ ప్రతాప్ రెడ్డి చెవ్వ వెంకన్న మెంతుల రమేష్ వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## నాచారంలో శివ హాస్పిటల్ సీజ్ , డాక్టర్ టి రఘునాథ స్వామి, మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9,( నిజం న్యూస్)కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేస్తుండగా బండి సంధ్య అనే రోగి మృతి చెందారన్న ఫిర్యాదుపై విచారణ నివేదిక ఆధారంగా శివ హాస్పిటల్, రాఘవేంద్ర నగర్, నాచారం, డాక్టర్ టీ . రఘునాథ్ స్వామి, జిల్లా వైద్య %డ% ఆరోగ్య అధికారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తన బృందంతో కలిసి ప్రైవేట్ ఆరోగ్య సౌకర్యాన్ని పరిశీలించారు. ప్రజారోగ్యాన్ని పరిగణనలోకి తీసుకోవడం కనుగొన్న వాటి ఆధారంగా శివ హాస్పిటల్ వైద్య చికిత్సలు ప్రత్యేకతలను (పీడియాట్రిక్స్, సర్జరీ, అల్ట్రాసౌండ్ స్కానింగ్, 2డి ఎకో, ఎక్స్-రే, క్లినికల్ పాథాలజీ ల్యాబ్, మూత్రపిండ శస్త్రచికిత్సలు టీకా సేవలు వంటివి) ప్రచారం చేస్తోంది. వారి సిబ్బంది, అలాగే సి ఈ ఏ చట్టం ప్రకారం తీవ్రమైన నియంత్రణ ఉల్లంఘనలు కార్యాచరణ లోపాల కోసం, శివ హాస్పిటల్, రాఘవేంద్ర నగర్, నాచారం, శుక్రవారం (09/08/2024) "సీజ్ చేయబడింది.డాక్టర్ సత్యవతి, డిప్యూటీ జిల్లా వైద్య %డ% ఆరోగ్య అధికారి, కీసర డివిజన్‌బీ డాక్టర్ జి. వినోద్, వైద్యాధికారి, యూపీహెచ్ సి మల్లాపూర్ శ్రీనివాస్ సీఈఏ విభాగం పాల్గొన్నారు.

## శరవేగంగా "పీర్జాదిగూడ కమాన్-పర్వతాపూర్" రోడ్డు విస్తరణ పనులు



**- శంకుస్థాపన చేసి 20 నెలలు గడిచిన పట్టించుకోని గత ప్రభుత్వం**

**- కాంగ్రెస్ పాలనలో పీర్జాదిగూడను ఆదర్శంగా అభివృద్ధి చేస్తాం..**

**- రోడ్డు విస్తరణకు సహకరించిన అధికారులకు,నాయకులకు,ప్రజలకు కృతజ్ఞతలు.**

**- పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9,( నిజం న్యూస్)పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పీర్జాదిగూడ కమాన్ - పర్వతాపూర్ ప్రధాన రహదారి నాలుగు లైన్ల విస్తరణ పనులకు 28 కోట్ల నిధులతో శంకుస్థాపన చేసిన గత పాలకుల పూర్తి నిర్లక్ష్యం కారణంగా సుమారు 2 సంవత్సరాలు కావస్తున్న ఎక్కడి గొంగడి అక్కడే అన్న చందంగా పనులు ముందుకు సాగక ప్రజలు అనేక ప్రమాదాలకు గురి అవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి చొరవతో అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో,నాయకుల,ప్రజల సహకారంతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమై శరవేగంగా జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో రోడ్డు విస్తరణ పనులను శుక్రవారం తుంగతుర్తి రవి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పాలనలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో అనేక అవినీతి అక్రమాలు,జరిగాయని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన అద్భుతంగా కొనసాగుతుందని అందుకు నిదర్శనంగా నేడు పీర్జాదిగూడ-పర్వతాపూర్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం అయ్యాయని,అతి త్వరలో రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తుంగతుర్తి రవి అన్నారు.రానున్న రోజుల్లో పీర్జాదిగూడ కార్పొరేషన్ రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కార్పొరేషన్ అభివృద్ధిలో సహకరిస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తుంగతుర్తి రవి అన్నారు.


## కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**- దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 09 (నిజం న్యూస్)బీ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తకోట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి ఫాలాలు అందరికీ అందాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పనిచేస్తున్నారని.. వాటిని అందరికీ అందేలా కాంగ్రెస్ నాయకులు కృత నిశ్చయంతో పనిచేయలని అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ అభివృద్ధి ఫలాలు సద్వినియోగం చేసుకొని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి పిజె బాబు , కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ , పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి , జెసిబి రాములు , శంకర్ యాదవ్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించిన మున్సిపల్ చైర్పర్సన్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 09 (నిజం న్యూస్) స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం లో భాగంగా గురువారం మున్సిపల్ ఛైర్పర్సన్ గందె అనసూయ, వార్డ్ కౌన్సిలర్స్ మరియు మున్సిపల్ కమీషనర్ సునీత పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. అనంతరం టీచర్స్ కాలనీ లో ఉన్న ప్రభుత్వ మార్కెట్ లైన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం, సీజనల్ వ్యాధులను రాకుండాతీసుకోవలసిన జాగ్రత్తలు, ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే దుష్పరిణామాలు వీధి కుక్కలపట్ల అప్రమత్తం ఉండాలని అవగాహన కల్పించారు. అనంతరం పట్టణం లోని అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అనిమల్ బర్త్ సెంటర్ డాక్టర్ మనోహర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 09 (నిజం న్యూస్) పంద్రాఆగష్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లాకలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... అధికారులందరూ సమన్వయంతో పనిచేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జయప్రద్రం చేయాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రావలసి ఉందని , అంతకంటే ముందుగా ఏర్పాట్లపై అందరు అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎస్. పి. ఆఫీస్ పెరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నామని అందుకనుగుణంగా వేదిక, బ్యారికేడింగ్ ,సీటింగ్ ఏర్పాటు తో పాటు లోపల, వెలుపలికి వెళ్లే దారిని లెవెలింగ్ చేయించాలని పోలీసు అధికారులకు సూచించారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలిసు బందోబస్త్ ఏర్పాట్లు చూడవలసిందిగా పోలీస్ శాఖకు సూచించారు. పట్టణమంతా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, రోడ్ల వెంట ముళ్ల పొదలను తొలగించాలని, అందరికి త్రాగు నీరు ఏర్పాటు చేయాలనీ మునిసిపల్ కమిషనర్ కు సూచించారు. రంగు రంగుల పూలతో వేదికను అందంగా అలంకరించాలని,హార్టికల్చర్ వాళ్ళు చూసుకోవాలని,విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, ముఖ్య అతిథికి జిల్లాలో జరుగుచున్న అభివృద్ధి పనులపై ప్రసంగం రూపొందించవలసినదిగా సి పి ఓ కు సూచించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం అతిథులను ఆహ్వానించాలని, ఇన్విటేషన్ కార్డ్స్ తయారు చేయాలని, మొత్తంగా అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన పనులను సమర్థవంతంగా పూర్తి చేసి, వేడుకలు విజయవంతంగా నిర్వహించేలా పర్యవేక్షించవలసినదిగా అదనపు కలెక్టర్ రెవిన్యూ, ఆర్. డి. ఓ కు సూచించారు. అదేవిధంగా గురుకుల ,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ల విద్యార్థులచే దేశభక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసినదిగా డి. ఈ. ఓ.ను ఆదేశించారు.సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ మయాంక్ మిత్తల్,ట్రైని కలెక్టర్ గరిమా నరుల,జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, రెవిన్యూ కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో మధుమోహన్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు,మున్సిపల్ కమీషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఫోర్స్ స్కూల్లో కెప్టెన్సీ మరియు వైస్ కెప్టెన్సుల ప్రమాణ స్వీకారోత్సవం

మంచిర్యాల (నిజంచెబుతాం ) ఆగస్టు 9 విద్యార్థులకు బాధ్యతల పట్ల చక్కని అవగాహన కల్పించాలని మరియు బాధ్యతలను నిర్వర్తించే విధానాలను తెలియపరచాలని తద్వారా సమాజంలో ఉత్తమంగా ఉండొచ్చునని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్థానిక ఆల్ఫోర్స్ స్కూల్లో ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడిన వివిధ కెప్టెన్స్ మరియు వైస్ కెప్టెన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే వివిధ బాధ్యతల పట్ల అవగాహన కల్పించాలని మరియు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు ప్రమాణ స్వీకారం అనంతరం తోటి విద్యార్థులు ఎన్నికైన వారికి శుభాభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ప్రమాణ స్వీకారం చేసిన విద్యార్థుల వివరాలు కెప్టెన్స్ ధ్రువ హౌస్ ఎం సంజన లక్ష హౌస్ ఎస్ సమన్వి సరస్ హౌస్ సిహెచ్ శ్రీవల్లి రాజన్ తేజన్ హౌస్ కే హాసిని తొమ్మిదవ తరగతి వైస్ కెప్టెన్ ధ్రువ హౌస్ ఆర్ శివతేజ లక్ష హౌస్ ఎం నిక్షిత్ కే శ్రీ ఉత్సవ్ తేజన్ హౌస్ ఎం యశ్వంత్ వీరికి నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు

## నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్ 600 బిల్ట్ కార్మికుల సమస్యల పై పోరాటం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9,( నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్రం,ములుగు జిల్లా, మంగపేట మండలం, కమలాపురం గ్రామపంచాయతీ లో. గరికపాటి మోహన్ రావు కి చెందిన 1200 ఎకరాలతో 1976లో బిల్ట్ కంపెనీ స్థాపన 6000 మంది కార్మికులతో, కొన్ని కారణాల వల్ల మూతపడ్డ కంపెనీ , 10 సంవత్సరాల నుండి కంపెనీ బీల్ట్ కార్మికులు చేస్తున్న పోరాటం, పట్టించుకోని ప్రభుత్వాలు,500 కోట్లు నుండి 1000 కోట్ల దాకా కార్మికులకు రావలసిన జీతాలు. 600 కుటుంబాలను రోడ్డున పడేసిన యాజమాన్యం గరికపాటి వారి బృందం, ఎన్నో సంవత్సరాల నుండి కార్మికులు వారికి రావాల్సిన బకాయిలు అడుగుతున్న పట్టించుకోని బిల్ట్ కంపెనీ యాజమాన్యం, ఈ సమస్య ఇంతకు ముందున్న ప్రభుత్వం దృష్టికి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని ప్రభుత్వాలు, కంపెనీకి సంబంధించిన 1200 ఎకరాలు ప్రభుత్వ స్థలం ఇప్పుడున్న పెద్ద పెద్ద కంపెనీలకు ఇవ్వాలని ఆలోచన ఉన్నట్టు తెలుస్తుంది, అదే స్థలంలో పనిచేసిన కార్మికుల సమస్య ఎందుకు పట్టించుకోవడం లేదని కార్మికుల ఆవేదన, తమకు రావాల్సిన బకాయిలు ఇచ్చిన తర్వాతనే ఎవరికైనా ఈ స్థలం అప్పగించాలి అని డిమాండ్ చేస్తున్నారు కార్మికులు. ములుగు ఎమ్మెల్యే మంత్రి సీతక్క ఈ సమస్యని వెంటనే పరిష్కరించాలి లేదంటే పెద్ద ఎత్తున పోరాటం చేయవలసి ఉంటుంది అని నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్ ప్రస్తుతం ఉన్న కార్మికులకు అండగా ఉంటానని తెలియజేశారు. కార్యక్రమం నిర్వాహకులు సభ అధ్యక్షులు కిషన్ నాయక్ నవ సంఘర్షణ సమితి ఎస్టి సెల్ రాష్ట్ర కన్వీనర్,మాచర్ల వెంకటస్వామి ఎక్స్ సర్పంచ్ జెడ్పిటిసి,తీగల రామన్న గౌడ్, బోయపల్లి లింగస్వామి గౌడు నవ సంఘర్షణ సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి, రామారావు, పంజాల సత్యనారాయణ గౌడ్, కార్మికులు పాల్గొన్నారు.

## పిర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9, నిజం న్యూస్ )ఎప్పటినుండి పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం చేసుకోవడానికి ఎత్తులు పై ఎత్తులు వేసి చివరకు కాంగ్రెస్ ఖాతాకు చేరింది, శుక్రవారం ఉదయం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కీసర ఆర్డీవో సమక్షంలో 21 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్కు మద్దతు తెలుపగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పై అవిశ్వాసం గెలిచింది, దీంతో కాంగ్రెస్ ఖాతాలోకి మరో కార్పొరేషన్ కూడా చేరింది పీర్జాదిగూడలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి కాంగ్రెస్ నాయకులు ఎన్నో రకాల ప్రయత్నాలు చేశారు,అసలు విషయానికి వస్తే ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి జీరో సపోర్ట్ ఉండగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లను గెలుచుకోవడం సవాలుగా మారింది మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాజీ గ్రంథాలయ చైర్మన్ దర్గ దయాకర్ రెడ్డి డిప్యూటీ మెరుపుల శివకుమార్ గౌడ్, ఫిర్జాదిగూడ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవిలు ఒక్కొక్కరిగా కార్పొరేటర్లను తమ వైపు మలుచుకోవడంలో వీరి వ్యూహాలు ఇక్కడ ఎంతగానో ఫలించాయి ఇక్కడ దృఢంగా ఉన్న జక్క వెంకటరెడ్డి మూలాలు కలపడం అంత ఈజీ కాదు కానీ చివరకు కాంగ్రెస్ వ్యూహామే ఫలించింది, పిర్జాదిగూడ కాంగ్రెస్ వశం అయింది,మేయర్గా అమర్ సింగ్ ని సుధీర్ రెడ్డి ప్రకటించారు రానున్న రోజులలో జరిగిన అవినీతి మూలాలతో బయటపెడతామని ప్రత్యేక నిధులతో కార్పొరేషన్ ముందుకు తీసుకుపోతామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు, గతంలో ఒక్కరోజైనా సరే తను పిర్జాదిగూడ మేయర్ గా కుర్చీలో కూర్చుంనని చెప్పిన మాట నెరవేరనుందని నాలుగున్నర సంవత్సరాలుగా పీర్జాదిగూడ చీకట్లో ఉండేదని నేటితో చీకటి రోజులు పోతాయని అమర్ సింగ్ అన్నారు త్వరలోనే పీర్జాదిగూడలో ఇంటి పనులు తగ్గిస్తానని సమయం కొద్దిగానే ఉంది కాబట్టి ప్రజలకు నమ్మకంగా పాలన అందిస్తానని తనకు అనుకూలంగా సపోర్ట్ చేసిన కార్పొరేటర్లకు సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు, తనకంటూ ఓ ప్రత్యేకత కార్పొరేషన్ ఓ గుర్తింపు తెచ్చిన జక్కా వెంకట్ రెడ్డి చివరి వరకు ఎన్ని మార్గాలు ఉన్నాయో అన్ని ప్రయత్నాలు చేసి ఓడిపోయారు, తోటి కార్పొరేటర్లే తనకు కానివారయ్యారని నిరాశ వ్యక్తం చేశారు,

## గాంధీ నగర్ లో మిస్టర్ బేకరీ ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 9,( నిజం న్యూస్)కాప్రా డివిజన్ గాంధీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మిస్టర్ బేకరీ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బైరీ నవీన్ గౌడ్ సీనియర్ నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## న్యూరుచి ఎగ్ కుల్ఫీ సెంటర్ ను ప్రారంభించిన పలుస రమేష్ గౌడ్

**- యువత ప్రభుత్వ ఉద్యోగాలు పొందే వరకు స్వయం ఉపాధిని ఎంచుకోవాలి**

**- పలుస రమేష్ గౌడ్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు %డ% మాజీ మున్సిపల్ చైర్మన్**



వనపర్తి బ్యూరో 09 ఆగస్టు (నిజం న్యూస్) వనపర్తి పట్టణం లోని బస్సు డిపో రోడ్ నందు హెచ్, డి,ఎఫ్, సి, బ్యాంకు ఎదురుగా నిరుద్యోగ యువకుడు సిరువాటి శంకర్ టీ, అర్, ఎస్, పార్టీ యువ నాయకుడు కొత్తగా కుల్ఫీ సెంటర్ ను నెలకొలిపాడు ఈ సందర్భంగా పలుస రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలకు రుచికరంగా ఉండే ఎగ్ కుల్ఫీ తో పాటు రాగి ముద్ద నాటుకోడి పులుసు, చేపల పులుసు, మొదలగు స్నాక్స్ వంటి వివిధ వంట రుచులను ప్రారంభించిన సిరువాటి శంకర్ ను అభినందిస్తూ ముఖ్యంగా యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా మీ శక్తి మేరకు సొంత వ్యాపారాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీ, అర్, ఎస్, పార్టీ జిల్లా అధికారప్రతినిధి, మాజి మునిసిపల్ చైర్మన్ వాకిటి శ్రీధర్, టీ, అర్, ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, సోషల్ మీడియా కన్వినర్ నందిమల్ల అశోక్, టీ, అర్, ఎస్, పార్టీ నాయకులు స్టార్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి పట్టణ ప్రగతి నిధులు ఇవ్వాలి

**- ప్రజా సమస్యలపై కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ కలెక్టర్ కు వినతి**



దేవరకద్ర / కొత్తకోట ఆగస్టు 09 (నిజం న్యూస్): గత 16 నెలలుగా పట్టణ ప్రగతి నిధులు రావడంలేదని కొత్తకోట బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ మున్సిపల్ పట్టణ సమస్యలపై వనపర్తి జిల్లా కలెక్టర్ కు ఆదర్శ సురభికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ భరత్ భూషణ్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా ప్రతి నెల 7 లక్షల చొప్పున గత 16 నెలాలుగా కోటి 12 లక్షలు పట్టణ ప్రగతి నిధులు రావడం లేదని..రాష్ట ప్రభుత్వం నుండి విడుదల చేయించాలని అన్నారు. నూతన మున్సిపాలిటీ ఏర్పాటు కొత్తలో కొత్తకోట మున్సిపాలిటీకి 20 కోట్లు మంజూరి అయిన విషయం పట్టణ ప్రజలందరికీ తెలిసిందేనని.. వీటిలో నుండి 6-7 కోట్ల పనులు మాత్రమే పూర్తి చేశారని.. మిగితా నిధులు రాలేదు కావున మిగితా నిధుల విడుదల కలెక్టర్ కలెక్టర్ కోరారు.ఎన్నికల కోడ్ కారణంగా మున్సిపల్ పట్టణంలో నూతన సిసి రోడ్ల పనులు మధ్యలోనే నిలిచిపోయాయని... అట్టి సిసి రోడ్ల పనులను చేసుకొనుటకు అనుమతులు ఇవ్వాలని ప్రజా సంక్షేమ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## ఆదివాసీ బంజారా దినోత్సవం



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి ఆగస్టు 09(నిజం చెపుతాం)ఆదివాసీ బంజారా దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మండలంలోని ర్యాలమడుగు తెట్టే కుంట తండా లోని భవాని మాత సేవాలల్ మహారాజ్ ఆలయంలో బంజారా సంప్రదాయ పూజ భోగ్ భండార్ కార్యక్రమంలో పాల్గొని భవాని మాతను దర్శించుకున్న గుల్లపు మచ్చేందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఛైర్మెన్ గుల్లపు మచ్చేందర్ అనంతరం మాజీ ఎంపీటీసీ అమ్ర్య నాయక్ గారిని మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.తదుపరి గిరిజనులను సన్మానించిన మచ్చేందర్ ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ బాషిత్,నారాయణఖేడ్ మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,నాగల్గిద్ద మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్,నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నెమ్లిమెట్ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి,నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రరాం గ్రామ తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్,నారాయణఖేడ్ మున్సిపల్ 4వ వార్డ్ అధ్యక్షులు శ్రీకాంత్,నాయకులు జుకల్ జగదీష్ పటేల్, పండరి,హర్షవర్ధన్ రెడ్డి,జగతి రాజు,శ్రీనివాస్,రాజు, ధన్ రాజ్,మనోహర్,శంకర్ గౌడ్,అభి పవర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన జీవనం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 09, (నిజం చెబుతాం):-పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన జీవనం సాగించవచ్చని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, మేయర్ నీతూకిరణ్ తో కలిసి స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని చంద్రశేఖర్ కాలనీలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. కమ్యూనిటీ హాల్ ఆవరణలో మొక్కలు నాటారు. నగరపాలక సంస్థ కమిషనర్ మకరందు, మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, తదితరులు ఉన్నారు.

